## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:06 | గురువారం ఆగస్ట్ 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## మాజీ రాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ
# ఆవిష్కరించిన మోదీ

'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్' పుస్తకావిష్కరణ



న్యూఢిల్లీ, ఆగస్టు 12 భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు.

పేజి 2లో ▶

- సుదీర్ఘ అనుబంధం: కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ప్రధాని.
- విలువైన మార్గదర్శకత్వం: రాష్ట్రపతిగా కోవింద్ ఇచ్చిన మార్గదర్శకత్వం ఎంతో విలువైనది.
- ఒకే దేశం-ఒకే ఎన్నిక: ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో కోవింద్ గొప్ప కృషి: మోదీ.
- యువతకు సందేశం: యువత ఆయన జీవిత అనుభవాల నుండి నేర్చుకోవాలి.
- చిరస్మరణీయ వారసత్వం: ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యానికి చిరస్మరణీయ వారసత్వం.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు




# పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం..

ప్రతి ప్రశ్నకూ సమాధానం చెబుతా : అమిత్ షా




## సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకు?

: స్పీకర్ అయ్యన్న



- సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకు?: అయ్యన్న
- వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదు
- సభకు రాని వారికి జీతాలు ఎందుకు?
- 6 నెలలు సభకు రాకుంటే అనర్హత వేటుపై చర్చ
- దొంగ సంతకాలను అరికట్టేందుకు ఫేస్ రికగ్నిషన్
- హాజరుకాని ఎమ్మెల్యేలకు వేతనాలపై చట్టం రావాలి
- ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై త్వరలో నిర్ణయం
- ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలు సభలో చర్చించాలి

అమరావతి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చున్నారు.

పేజి 2లో ▶

# వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు



## మంత్రులతో భేటీలో సిఎం చంద్రబాబు



- దీనిపై హైకోర్టుకు సిట్ నివేదిక అందచేత
- ఈ అక్రమాలపై వైసిపిని గట్టిగా నిలదీయాలి


వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవలి కాలంలో ఇంత అన్యాయంగా జవాబపత్రాల ముల్యాంకనం ఎన్నడూ జరగలేదని.. మూడు సార్లు పేపర్లు దిద్దించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సిట్ సమర్పించిందని.. దీనిపై వైసీపీని నిలదీయాల్సిందే అని మంత్రులకు సూచించారు. అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం మధ్యాహ్నం లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం అన్నారు.

మంత్రులు అందరూ సిట్ రిపోర్ట్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వైసీపీ నిర్వాకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. వాటిపై అసెంబ్లీలో కూడా చర్చిద్దామన్నారు.

పేజి 2లో ▶

# సాంకేతిక సమస్య..

నీట్ పీజీ అభ్యర్థులకు తప్పుడు మెసేజ్




# బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకానికి ప్రభుత్వం శ్రీకారం

నేడు ఆగస్టు 13 గురువారం సచివాలయంలో బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్




## కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్లు ఎక్కడివో చెప్పాలి: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: నగరంలో భూ కేటాయింపుల వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. భూ కేటాయింపులపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు.

పేజి 2లో ▶

- రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడివి?: మంత్రి శ్రీధర్‌బాబు
- గతంలో ఎకరా రూ.90 లక్షలకే కేటాయింపు
- తమ ప్రభుత్వం ఎకరాకు రూ.1.50 కోట్లు చొప్పున కేటాయింపు
- 5 ఎకరాల భూమికి రూ.7.5 కోట్లు మాత్రమే
- అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దు
- హెల్త్ పాలసీతో హైదరాబాద్‌కు ప్రయోజనం
- పారిశ్రామికవేత్తలను భయపెట్టడం సరికాదు
- తెలంగాణ నీటి వాటాలపై రాజీ లేదు

## ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి..



# సంపాదకీయం

## మోదీ ఘటనా ఘటన సమర్థత ఏమైంది?

జూలై 20న దేశ రాజధానిలో విద్యార్థులపై పోలీసులు రకరకాల ఆయుధాలతో జరిపిన దాడులు సృష్టించిన గాయాల నుంచి చాలా మంది కోలుకునే ఉంటారు. అయితే అప్పటి నుంచీ పార్లమెంటు సమావేశాలు మాత్రం దాదాపు స్తంభించిపోయాయి. విద్యార్థులపై పోలీసు దాడులకు ఆదేశాలు ఎవరు జారీ చేశారో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు.

ఒకవైపు దేశ రాజధానిలో గత కొద్ది రోజులుగా ఎడతెరపి లేని వర్షాలు ప్రజాజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తుండగా మరో వైపు పార్లమెంటులో నినాదాలు రాజకీయ వాతావరణాన్ని స్తంభింపచేస్తున్నాయి. 'పేపర్ చోర్, గద్దీ ఛోడ్' అని నిన్నటివరకూ నినదించిన ప్రతిపక్షాలు ఇప్పుడు 'అమిత్ షా జవాబ్ దో, చందాచోర్, గద్దీ ఛోడ్' అని అని నినాదాలు చేస్తున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మంగళవారం మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీతో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల మధ్య పార్లమెంటు భద్రతా సిబ్బంది గోడలా నిలుచోవలసి వచ్చింది. ఈ రణగొణ ధ్వనుల మధ్య కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన వార్తలు కూడా కొట్టుకుపోయినట్లు కనిపిస్తోంది.

వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నవారు, మోదీ సర్కార్ అనుకున్న విధంగా డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా చేయగలుగుతుందని భావించినవారు ఇప్పుడు నిరాశ చెందే ఉంటారు. ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ టీమ్ రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెచ్చిపోయిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఆయన మద్దతుదారులు ఉప్పొంగిపోయారు. మోదీకి దాసోహమై, ఆయన చర్యలకు భయభ్రాంతులై ఉన్న అనేక రాజకీయ పార్టీలు ఈ దేశంలో ఇక ఆయనకు తిరుగులేదని, ఆయన అడుగుజాడలను అనుసరించడం మినహా చేయగలిగేదేమీ లేదనే నిర్ధారణకు వచ్చారు.

నిజానికి గత రెండేళ్ల నుంచీ అంతర్జాతీయంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్యలు విదేశీ విధానం విషయంలో మోదీని ఆత్మరక్షణలో పడవేస్తున్నాయి. గత రెండు నెలలుగా దేశ వ్యవహారాలలో సంభవించిన అనేక పరిణామాలు ఆయన కల్పించిన భయోపేత వాతావరణాన్ని తుత్తునియలు చేశాయి. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, పిల్లలు మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం మోదీ అజేయశక్తిని మొట్టమొదటసారి దెబ్బతీసింది. ఈ ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం దేన్నైనా లెక్కచేయని తత్వాన్ని మార్చుకునేలా చేసింది. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. రైతు ఉద్యమం మాదిరే ఈ ఉద్యమాన్ని కూడా అణిచివేస్తే సద్దుమణిగి పోతుందనుకున్నవారు కింకర్తవ్య విమూఢులయ్యారు. పరాన్న జీవులు, బొద్దింకలు అని విమర్శించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విద్యార్థుల కేసులు వినడం ప్రారంభించారు. తొలుత అతుల్ లిమాయే వంటి ఆర్‌ఎస్‌ఎస్ నేతలు విద్యార్థుల ఆందోళనను దేశద్రోహం క్రింద అభివర్ణించినా ఆ తర్వాత మోహన్ భాగవత్ ఆలస్యంగానైనా స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సరిగా అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. 'పక్షులకు కూడా పాడిచే హక్కు ఉంది' అని ఆయన తాజాగా ప్రకటించారు. 'మనం వారి మాట వినాలి. వారితో మనం మాట్లాడలేకపోయాం. అందుకే వారు నిరసన తెలిపారు.' అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా యువతను మెప్పించే విధంగా ఇన్‌స్టాగ్రామ్‌లు, రీల్స్ చేయడం మొదలుపెట్టారు. మంత్రులు సైతం విద్యార్థుల పరిభాషలో డెలులూ, ఫోమో అంటూ మాట్లాడసాగారు. ఈ నెల 8న ఢిల్లీ ఐఐటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధానమంత్రి ఆలోచన లేకుండా తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలని, నిజమైన పరిష్కారాల కోసం ధైర్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చేసింది అదే కదా! వారే కనుక ప్రశ్నించే ధైర్యం చేయకపోతే ప్రశ్న పత్రాల లీక్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టేందుకు ఆగమేఘాలపై బిల్లును ప్రవేశపెట్టేవారే కాదు. ఈ నెలరోజుల సమావేశాల్లో పార్లమెంటులో చెప్పుకోదగినదేమైనా ఉన్నదంటే ఈ బిల్లు ఆమోదం పొందడం మాత్రమే.

మన సనాతన ధర్మంలో ప్రశ్నకు అత్యంత విలువైన స్థానం ఉన్నదని బీజేపీ సిద్ధాంతకర్తలకు వేరే చెప్పనక్కర్లేదు. భగవద్గీత, ఉపనిషత్తులు ప్రశ్నకు ప్రాధాన్యమిచ్చాయి. సత్యాన్ని అన్వేషించే క్రమంలో ప్రశ్నించే స్వేచ్ఛకు, అన్వేషణకు ఇచ్చిన విలువ మన సంస్కృతిలో మరి దేనికీ లేదు. తాము తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, అనైతిక పనులు, తాము కుప్పకూల్చిన వ్యవస్థలు, అవినీతి కార్యకలాపాలను ప్రశ్నించాలంటే భయపడే పరిస్థితి ఇంతకాలం ఎదురయింది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితిలో కొద్దిగా మార్పు వస్తున్నట్లు కనపడుతోంది.

విద్యార్థుల ఆందోళన సద్దుమణిగిందో, లేక కొత్త ప్రాంతాల్లో తలెత్తుతుందో, లేక ఇతరేతర శక్తులకు ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పలేము కాని మోదీ విజృంభణ వల్ల దెబ్బతిన్న ప్రతిపక్షాలకు మాత్రం ఎక్కడలేని ఉత్సాహాన్ని కల్పించింది. పశ్చిమబెంగాల్‌లో బీజేపీ ఘన విజయం, ఇండియా కూటమి పార్టీల్లో చీలిక, విభేదాల వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రతిపక్షాలు ఊపిరి పీల్చుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్‌గాంధీ నిర్వహించిన 'ఛాత్రోంకి ఘూంజ్'కు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం కీలక పరిణామంగా భావించవచ్చు. రాబోయే ఎన్నికల్లో విద్యార్థులు సృష్టించిన మోదీ వ్యతిరేకతను తమకు అనుకూలంగా ఉపయోగించుకునేందుకు విపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తాయనడంలో సందేహం లేదు. అందుకే పార్లమెంట్‌లో ఆద్యంతం వేడిని కొనసాగిస్తూ వచ్చారు. ఇప్పుడా వేడి వీధుల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నది.

సున్నా కన్నా ఎంత ఎక్కువైనా కాంగ్రెస్‌కు మంచిదే. కాని శిఖరస్థాయికి చేరుకున్న బీజేపీకి మాత్రం పడిపోకుండా ఉండేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది. ఇప్పటి వరకూ తిరుగులేని నేతగా ఉన్న నరేంద్రమోదీకి విద్యార్థులు, ప్రతిపక్షాలు మాత్రమే సమస్య కాదు. పార్టీలోనూ, సంఘ్ లోనూ ఆయనకు అంతర్గత సమస్యలు లేకపోలేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ఆయన నియమించిన నితిన్ నబీన్ ఖాళీ చేసిన సీటులో పార్టీ ఓడిపోవడం సాధారణ విషయం కాదు. నిజానికి మోదీ కీలకమైన పదవుల్లో నియమించిన నేతల విషయంలో పార్టీలో అసంతృప్తి రగులుతూనే ఉన్నది. ఢిల్లీలో పార్టీ కార్యాలయంలో తిరుగుతూ, పార్టీ కార్యదర్శి స్థాయి నేత అపాయింట్‌మెంట్ కోసం కూడా గంటలతరబడి వేచి చూసిన రేఖాగుప్తాను ముఖ్యమంత్రిగా నియమించడంపై తీవ్ర అసంతృప్తి ఉన్నది. ఉజ్జయిని భూ కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాతే మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఫలానా నేత ఉన్నారన్న విషయం ప్రపంచానికి తెలిసింది. అసోం, పశ్చిమబెంగాల్‌లో ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యమంత్రులైనవారి గురించి తప్ప బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అనామక నేతల పేర్లు చెప్పేందుకు కష్టపడాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రుల సంగతి అటుంచితే ఇటీవల కేంద్రంలో ఇద్దరు మంత్రులు వివాదాస్పదులయ్యారు.

## సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

సాయంత్రం పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు.

వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు.

"సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని అయ్యన్న తెలిపారు.

## వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి తప్పులూ చేయలేదని, అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. డీఎస్సీపై వైసీపీ శాసనమండలిలో లేవనెత్తితే దీటుగా సమాధానం చెబుదామన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, ఆధారాలతో సహా నిరూపిద్దామని మంత్రులకు సూచించారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అగ్రెసివ్‌గా ముందుకు వెళదామని, వైసీపీ నేతలను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేయాలన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట డ్రామాలాడితే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత లేని ప్రతిపక్ష హోదాను ఎవరిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా.. 23 మంది ఉంటే నలుగురిని లాగేస్తే ప్రతిపక్షహోదా టీడీపీకి పోతుందని జగన్ చెప్పారని, ఇప్పుడు ఆ మాటలను మరిచిపోయారని మంత్రులు తెలిపారు. సోషల్ మీడియాలో ఆనాటి జగన్ మాటలు నేటికీ చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై శాసనమండలిలో దుమ్ముదులుపుతామని మంత్రులు అన్నారు. ఈ సందర్భంగా సిట్ నివేదికను తెలుగులోకి అనువదించి మరీ మంత్రులకు సీఎంవో అధికారులు వివరించారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి..

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ౧×జజ× ఆధ్వర్యంలో జరిగిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట చాప్టర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి.. పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా గిరిజన యువతను మార్చాలనే గొప్ప లక్ష్యంతో 'టిక్కీ' పని చేస్తోందని ఆయన అభినందించారు. గిరిజన బిడ్డలు సబ్సిడీలను ఎలా అందుకోవాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ఎలా వినియోగించుకోవాలో టిక్కీ ప్రతినిధులు ఒక మార్గదర్శిగా ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు.

### ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ...

గిరిజన యువత వ్యాపార రంగంలో ఎదగడానికి ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ చాలా ముఖ్యం. కష్టపడితే ఎవరైనా విజయాలు సాధించవచ్చు. అని పేర్కొన్నారు నిజామాబాద్ జిల్లా గవర్నమెంట్ స్కూల్ లో చదివిన రమేష్ నాయక్ అనే గిరిజన బిడ్డ లండన్ లో 16 హోటళ్లు స్థాపించి గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగాడనీ తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీ ప్రైడ్ ద్వారా సహకారం అందుకున్న సురేష్ నాయక్ అనే మరో గిరిజన బిడ్డ హైదరాబాద్ లో హార్లిక్స్ బర్త్ డే కేకులు తయారుచేస్తూ పెద్ద కంపెనీలతో పోటీపడుతున్నాడు. ఇలాంటి స్ఫూర్తిదాయక కథల నుంచి యువత నేర్చుకోవాలి.ఒకప్పుడు కేసీఆర్ గారి నాయకత్వంలో గిరిజన అభివృద్ధి కోసం వందల కోట్ల సబ్సిడీలు ఇస్తూ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాం. అని గుర్తు చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారి గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. ఎన్నో గురుకులాలు నిర్మించి నాణ్యమైన విద్యను అందించాం.తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచాం. అని దీనివల్ల ఎంతో మంది గిరిజన బిడ్డలు నేడు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు.రాష్ట్రంలోని 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజన బిడ్డలను సర్పంచులుగా చేసి వాళ్లకు రాజ్యాధికారాన్ని అందించాం. అని అన్నారు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఆ సంవత్సరం ఖర్చు కాకపోతే, అవి ల్యాప్స్ కాకుండా మరుసటి ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెచ్చి పక్కాగా అమలు చేశాం. 6 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను రైతులుగా మార్చాం. అని పేర్కొన్నారు కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర ద్రోహం చేస్తోంది. మేనిఫెస్టోలో ఎన్నో చెప్పారు.. పదో తరగతి పాస్ అయితే రూ.10 వేలు, పీజీ చేస్తే రూ.2 లక్షలు అన్నారు.. కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు.మొన్న అసెంబ్లీలో మేం ప్రశ్నిస్తే.. ఎస్టీ కార్పొరేషన్ కు రూ.2,730 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పిందన్నారు కానీ ఖర్చు పెట్టింది కేవలం రూ.70 కోట్లు మాత్రమే. ఆ డబ్బులు కరెంట్ బిల్లులకు, ఫ్యాన్లకు, కార్లకు సరిపోయాయి. ఒక్క గిరిజన బిడ్డకు కూడా ఉపాధి కల్పించలేదు.ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇవాళ లక్ష ఎకరాల అసైన్డ్ భూములను గుంజుకుని పేదలను రోడ్డున పడేశారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు లగచర్లలో భూములు ఇవ్వబోమని అడిగిన పాపానికి లంబాడీ బిడ్డలను జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. గిరిజనుల భూములను లాక్కుని ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డికి, అల్లుడు సత్యకు కట్టబెట్టుకుంటున్నారనీ మండిపడ్డారు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులు బడ్జెట్ లో పెడుతున్నారు కానీ, ఖర్చు మాత్రం సగం కూడా కావడం లేదు. యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు కానీ ఎక్కడా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు.యువతకు అన్యాయం జరుగుతున్న ఈ పరిస్థితుల్లో టిక్కీ (౧×జజ×) లాంటి సంస్థలు కేవలం సహకారం అందించడమే కాకుండా, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఒక ప్రెజర్ గ్రూప్ గా కూడా పనిచేయాలనీ తెలిపారు పెండింగ్ లో ఉన్న సబ్సిడీలను రాబట్టడానికి కృషి చేయాలి. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా మేం గిరిజనుల పక్షాన పోరాడుతాం. అని సిద్దిపేట జిల్లాలోని ఎస్టీ యువతీ యువకులు టిక్కీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో సభ్యులుగా చేరి, నైపుణ్యాలు పెంచుకుని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు

## బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు మహిళలు ఆర్థిక వృద్ధి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కుట్టు వృత్తిపై ఆసక్తి, నైపుణ్యం ఉన్న పేద, నిరుద్యోగ బీసీ మహిళలకు 100 శాతం ప్రభుత్వ సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించే పథకాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది.రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను బీసీ మహిళలకు అందించనున్నారు. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లను అందజేయడం ఈ పథకం ప్రత్యేకత. అని తెలిపారు ఆగస్టు 13, 2026 గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని జీ-29లో ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.కుట్టు వృత్తిపై నైపుణ్యం ఉన్న మహిళలకు ఆధునిక ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించడం ద్వారా ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందే అవకాశం కల్పించడంతో పాటు, వారి ఆదాయాన్ని పెంచి

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

మొదటిపేజీ తరువాయి

**ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోదీ**

భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

## పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం..

మొదటిపేజీ తరువాయి

పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

అధికార, ప్రతిపక్షాలపోటాపోటీ

చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కు లేఖ రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో "కనిపించడం లేదు", "పారిపోయారు" వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ(=ఖుష్ట్రబశ్రీ +ఖఅనష్ట్రఱ)ని ఉద్దేశించి సవాల్ చేశారు.

## సాంకేతిక సమస్య..

### నీట్ పీజీ అభ్యర్థులకు తప్పుడు మెసేజ్

మొదటిపేజీ తరువాయి

నీట్ పీజీ 2026 (చీజుజు-ూ+ 2026) ప్రవేశ పరీక్షకు హాజరయ్యే కొందరు అభ్యర్థులకు సెంటర్ వివరాలు తప్పుగా వెళ్లాయి. సాంకేతిక సమస్య కారణంగా ఈ పొరపాటు జరిగినట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (చీదీజుమీ) బుధవారం స్పష్టం చేసింది. సరైన సెంటర్ వివరాలతో అభ్యర్థులకు మళ్లీ ఎస్ఎంఎస్, ఈ మెయిళ్లు పంపినట్లు పేర్కొంది. అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష సెంటర్లను ఎన్‌బీఈఎంఎస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు బోర్డు తెలిపింది. గతంలో వచ్చిన ఎస్ఎంఎస్‌ను పరిగణనలోకి తీసుకోకుండా అధికారిక పోర్టర్‌లో వివరాలను సరిచూసుకోవాలని స్పష్టం చేసింది. నకిలీ వెబ్‌సైట్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని సూచించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30న పరీక్ష నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

**మార్పులకు ఆగస్టు 15 వరకు అవకాశం..**

నీట్ పీజీ 2026 దరఖాస్తుల్లో ఫొటో, సంతకం, వేలి ముద్ర నిబంధనలకు అనుగుణంగా లేని అభ్యర్థులకు ఎన్‌బీఈఎంఎస్ (చీదీజుమీ) చివరి అవకాశం ఇచ్చింది. ఆగస్టు 15 రాత్రి 11.55 గంటల వరకు ఎడిట్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ గడువులోగా తప్పులను సరిచేయకపోతే దరఖాస్తును తిరస్కరించే అవకాశం ఉందని బోర్డు స్పష్టం చేసింది. అభ్యర్థులు ఎన్‌బీఈఎంఎస్ అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలతో లాగిన్ అయి.. అప్‌లోడ్ చేసిన ఫొటో, సంతకం, బొటనవేలి ముద్ర ఆమోదం పొందాయో లేదో చూసుకోవాలని పేర్కొంది. నిబంధనలకు సరిపోని వాటిని గడువులోగా సరిచేయాలని తెలిపింది. పరీక్షతో పాటు కౌన్సెలింగ్, ప్రవేశ ప్రక్రియ పూర్తయ్యే వరకు దరఖాస్తులో ఇచ్చిన ఈమెయిల్, మొబైల్ నంబర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని బోర్డు సూచించింది. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వాటి ద్వారా పంపే అవకాశం ఉన్నందున అభ్యర్థులు తరచూ పరిశీలించుకోవాలని పేర్కొంది.

## కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్లు ఎక్కడివో చెప్పాలి: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి పాదయాత్ర

**• ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం**

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 12:**
(కోహెడ ప్రసాదరావు)

ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా మాజీ శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి బుధవారం పాదయాత్ర నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నారాయణపూర్, గొట్లమిట్ట, కోహెడ తదితర గ్రామాల్లో ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరాగా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి, ముఖ్య కూడలి వద్ద ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఎండగట్టారు. నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో ముందస్తు చర్యలుగా ప్రభుత్వం తీసుకోవడంలో విఫలమవుతుందని ఉన్నారు. నిర్మాణ దశలో పలు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రయోజనాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. అలాగే ఏఐఎస్ఎఫ్ఫమావేశ లక్ష్యం,ఆశయాలు వివరించారు.
ప్రభుత్వ విద్యా పరిరక్షణ కై కార్పొరేటీకరణను నిరోధించి,



ఉచిత సమగ్ర విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు.
హక్కుల పోరాటం, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం మరియు విద్యార్థుల సమస్యల తక్షణ పరిష్కారం కై పోరాటం స్వల్పతామన్నారు.
1936 లక్నో ఆవిర్భావం నుండి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ పోరాటం, విశాఖ ఉక్కు, 18 ఏళ్ల ఓటు హక్కు సాధన వరకు ఉన్న ఏఐఎస్ఎఫ్ చారిత్రక స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పేర్కొన్నారు.
ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశం లో పెట్రోల్ డెజీల్ గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగింది. సామాన్యులు బతకడం చాలా ఇబ్బందిగా మారిందని దుయ్యపట్టారు.
నీట్ పేపర్ లీక్ చేసి ఎందరో మంది విద్యార్థులు జీవితాలు నాశనం చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం అని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో
కనుకుట్ల శంకర్ (సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు)
జాగీరి సత్యనారాయణ (హుస్నాబాద్ నియోజకవర్గ కార్యదర్శి)
గాడిపే మల్లేష్ (జిల్లా సహాయ కార్యదర్శి)
కిష్టాపురం లక్ష్మణ్ (ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి)
గూడ పద్మ (మహిళా సమైక్య అధ్యక్షురాలు)
జనగాం రాజ్‌కుమార్ ( ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు)
వెల్పుల శ్రీనివాస్ (సిపిఐమండల కార్యదర్శి)
బెక్కంటి సంపత్ (సిపిఐనాయకులు)
బోనగిరి శంకర్ (సిపిఐ సహాయ కార్యదర్శి)
చిట్యాల శేఖర్ (ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ)
చిట్యాల రాజు, కందుకూరి మహేష్ ( ఏఐవైఎఫ్/ ఏఐఎస్ఎఫ్ నాయకులు)
ముఖ్య కార్యకర్తలుమనోజ్, అఖిల్, అనిల్, సాగర్, రమేష్ , సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా ఎర్ర సత్యం వర్ధంతి

**•మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**

కల్వకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ అమరవీరుల స్తూపం దగ్గర ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.పాలమూరు నేలపై అణిచివేతకు వ్యతిరేకంగా పోరాట గళం విప్పిన వీరుడు పేదల హక్కుల కోసం బడుగు బలహీన వర్గాల శ్రమజీవుల కోసం బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పండుగ సాయన్న వారసునిగా పాలమూరు అగ్రవర్ణాల అహంకారాన్ని అణచివేసిన సామాజిక విప్లవ వీరుడు ఎర్ర సత్యం అన్న వర్ధంతిని ఈరోజు కల్వకుర్తి లో బీసీ జేఏసీ



సంఘం మరియు కల్వకుర్తి ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఈరోజు ఎర్ర సత్యం అన్న వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,బీసీ సబ్ ప్లాన్ కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు మ్యాకాల రాజేందర్,డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ మరియు బిసి సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు గౌడుగు భానుచందర్,పెద్దయ్య యాదవ్,ముదిరాజ్,సొసైటీ అధ్యక్షులు రామస్వామి, ముదిరాజ్ తాలూకా నాయకులు బండారి శ్రీనివాసులు,జిల్లాల అధ్యక్షులు తాడెం జంగయ్య, బిసి సెల్ అధ్యక్షులు పురుగుల నరసింహ,గుడి శ్రీనివాసులు, నిరంజన్ ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్,అంజి యాదవ్,రమేష్,అరవింద్ గౌడ్,జమ్ముల శంకర్,జనార్దన్, దస్తగిరి,రాములు,జంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదంలో గాయపడిన కెలావత్ శ్రీనును పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 12**
జెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నెమల్లి గుట్ట తండాకు చెందిన కెలావత్ శ్రీను 12-08-2026 ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు ఆసుపత్రికి వెళ్లి కెలావత్ శ్రీనును పరామర్శించారు. వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం శ్రీను కుటుంబ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే శ్రీనుకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో దీ=హా పార్టీ మాజీ మండల అధ్యక్షులు జోగయ్య, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, ూజ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నగేష్, సీనియర్ నాయకులు ప్రసాద్, జెపల్లి గ్రామ వార్డు సభ్యులు గోపాల్ నాయక్, దీ=హాం నాయకులు తరుణ్, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ సమస్యల మీద పోరాడుదాం

**•సమ సమాజ నిర్మాణం కై సుదీర్ఘ పోరుకు సిద్ధమవుదాం**

**జన సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12**
ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో
ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి పుట్టా రవి మాదిగ పర్యవేక్షణలో
ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు
మండల ఇంచార్జ్
అందే సామ్యూల్ మాదిగ
కుల పెద్దల సమక్షంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది
పద్మశ్రీ మందకృష్ణ మాది ఆధ్వర్యంలో 9% సాధించిన రిజర్వేషన్లను మాదిగ బిడ్డలు చదువుకొని ఆ ఫలాలను పొందాలని తెలియజేస్తున్నాం
మహనీయులకలలను నిజంచేద్దాం రాబోయే రోజులలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన



ప్రజల పక్షాన వాళ్లకు జరుగుతున్న అన్యాయాలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడుద్దాం దేశమే మన మాదిగలవైపు వస్తున్నదని మర్చిపోవద్దని తెలియజేస్తున్నాం
గ్రామ కమిటీ అల్మాస్పూర్
మల్యాల శ్రీనివాస్ మాదిగఅధ్యక్షులు
నేరెళ్ల జీవన్ మాదిగ ఉపాధ్యక్షులు
పసుల సంపత్ మాదిగ
నార్పుల అరుణ్ మాదిగ
మునిగే నరసయ్య మాదిగ అధికార ప్రతినిధి
నార్పులఊషయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి
పసుల బాల మల్లయ్య మాదిగ
మల్యాల ప్రాలాద్ మాదిగ
నేరెళ్ల శంకర్ మాదిగ కార్యదర్శి
మల్లారపు దేవయ్య మాదిగ




మల్యాల రామయ్య మాదిగ సహాయ కార్యదర్శి
నేరెళ్ల లింగయ్య మాదిగ
నేరెళ్ల ఆశయ మాదిగ
మల్యాల దేవరాజు మాదిగ
నేరాల బుచ్చయ్య మాదిగ
పసుల పోషమల్లు మాదిగ
తదితరులు పాల్గొన్నారు
ఖానాపురం లక్ష్మణ్ మాదిగ
ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు
మండల ఇన్చార్జి

## జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారం అందుకున్న డా.వాసరవేణి పర్శరాములుకు సన్మానం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 :**
ఇటీవల భాషా సాహిత్యంలో కృషి చేసినందుకుగాను జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారం అందుకున్న డా.వాసరవేణి పర్శరాములును తెలంగాణ వివేక రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 12 బుధవారం సాయంత్రం ఎల్లారెడ్డిపేటలో శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపెన రమేశ్ మాట్లాడుతూ వాసరవేణి పర్శరాములుగారు డిల్లీలో పురస్కారం అందుకున్నందుకు గర్వకారణం అని. ఇంకా భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని ఆత్మీయులుగా సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెవిరసం జిల్లా కార్యదర్శి



దుంపెన రమేశ్, బండారి బాల్ రెడ్డి, కానాపురం లక్ష్మన్ రొడ్డ రామచంద్రం మద్దుల బుగ్గారెడ్డి నేవూరి శ్రీనివాస్ రెడ్డి బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో (ఆర్టీఐ-2005) బోర్డులు ఏర్పాటు చేయాలి

**•పలు పాఠశాలల్లో బోర్డులు లేకపోవడంపై కంద పెద్ద నర్సింహ ఆగ్రహం**
**•పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని మండల విద్యాధికారి**

**కందుకూరు న్యూస్ (ఆగస్ట్ 12) జనసముద్రం**
కందుకూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమాచార హక్కు చట్టం కు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై కంద పెద్ద నర్సింహ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎమ్ఈఓ నర్సింహ పట్టించుకోవడం లేదని కంద పెద్ద నర్సింహ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఆర్టీఐ కి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.




ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేసి, సంబంధిత ప్రజా సమాచార అధికారి వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
"ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కు ఉంది. ఆర్టీఐ చట్టం అమలులో ఉన్నప్పుడు పాఠశాలల్లో కూడా పారదర్శకత ఉండాలి. వెంటనే ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలి" అని కంద పెద్ద నర్సింహ డిమాండ్ చేశారు

## బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు ఘన సన్మానం

**---హాజరైనమాజీమంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే సతీష్**

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 12:**
( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ ఉదయ్ నాగరాజు బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన సందర్భంగా బుధవారం పౌర సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు , హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గారు హాజరై ఉదయ్ నాగరాజు ని ఘనంగా సన్మానించారు.







ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శనిగరం గ్రామానికి చెందిన వ్యక్తి బ్రిటన్‌లోని ప్రతిష్ఠాత్మక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికవడం తెలంగాణకు, ఉమ్మడి కరీంనగర్ ప్రాంతానికి, ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని అన్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఉదయ్ నాగరాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయన విజయంతో శనిగరం గ్రామం, కోహెడ మండలం, హుస్నాబాద్ నియోజకవర్గం పేరు ప్రపంచస్థాయిలో మరింత మారుమోగాలని కోరుకున్నారు. అనంతరం ఉదయ్ నాగరాజు మాట్లాడుతూ, జిల్లాలో పెద్ద ఎత్తున తనకు నిర్వహించిన సత్కారంతో చూపిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉదయ్ నాగరాజును శాల్వాలతో సత్కరించే అభినందనలు తెలిపారు.ఈ పౌర సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, నారదాసు లక్ష్మణరావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయ్ నాగరాజు గారికి ఘనంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి పదాధికారుల ఆత్మీయ సమావేశం



**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 12: (కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్లపల్లి వేణుగోపాల స్వామి దేవస్థానం (కిష్టస్వామి గుట్ట) ఆవరణలో బుధవారం జిల్లా మండల పదాదికారుల ఆత్మీయా సన్మానం నిర్వహించారు.
మండల కార్యవర్గ సమావేశంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం వెంకటేశం నియామకం సందర్భంగా పలువురు బిజెపి పార్టీ నాయకులు ఆయన ఘనంగా సన్మానించారు. పార్టీకి చెందిన నాయకులతో పాటు పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు హాజరైవల జిల్లా రాష్ట్ర కార్యవర్గంలో పదవులు పొందిన నాయకులను శాలువాల కప్పి సన్మానించారు . అలాగే పార్టీకి చెందిన సర్పంచులను వివిధ ప్రజాప్రతినిధులను సహితం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తడిసిన రాజశేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సర్పంచులు మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి, అమూల్య రాజశేఖర్ రెడ్డి, పార్టీకి చెందిన మండల గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

# డిండి సమగ్రాభివృద్దే నా లక్ష్యం:- ఎమ్మెల్యే బాలు నాయక్

-డిండి ఇరిగేషన్ బాధిత రైతుల భూముల సర్వే.
-అర్వత కలిగిన ప్రతి రైతుకు పట్టాలు,ప్రభుత్వ పథకాలు.
-ప్రతి గ్రామానికి తాగునీరు అందాలి.
-డిండి ప్రాజెక్టు నీటిని పొదుపుగా వినియోగించాలి.
-మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం
-అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్
-ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష, స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగుల లోపు ఉండాలి.
-పశుసంవర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి.
-నల్లగొండ-డిండి డబల్ రోడ్డు పనులు వేగవంతం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 12: డిండి :-**




నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం డిండి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనీతీరు,అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు అర్హత ఉన్న రైతులకు భూ పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.కొత్తగా పట్టాలు పొందిన రైతులు అర్హతల మేరకు రైతు భరోసా,రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని,ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.డిండి మండలంలో అర్హత ఉన్న రైతులందరికీ పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటాం.భూమి ఉన్న ప్రతి అర్హత రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఉపాధి హామీ పనులతో గ్రామాల అభివృద్ధి,ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు.జలసిరి పనులతో పాటు గొర్రెలు,బర్రెల షెడ్లు, పండ్ల తోటలు వంటి పనులను అర్హతలకు అనుగుణంగా గ్రామపంచాయతీ తీర్మానంతో చేపట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.డిండి ప్రాజెక్టు నుంచి ఇప్పటికే వ్యవసాయ అవసరాల కోసం నీటిని విడుదల చేశామని తెలిపారు.రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకొని పంటల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామానికి తాగునీరు అందాలని,మిషన్ భగీరథ ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి నిరంతరంగా సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.పైపులైన్లు,మోటార్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.
మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి,వారికి స్వయం ఉపాధి,జీవనోపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు.అర్హులైన వారికి వృద్ధాప్య పెన్షన్‌తో పాటు ప్రభుత్వం అందిస్తున్న వితంతు, వికలాంగులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు,గీత కార్మికులు,చేనేత కార్మికులు,హెచ్ఐవీ బాధితులు, ఫైలేరియా బాధితులు,డయాలసిస్ రోగులు తదితర అర్హత కలిగిన వర్గాల పెన్షన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అర్హత ఉన్న ఏ ఒక్కరూ పెన్షన్‌కు దూరం కాకూడదు,అధికారులు అర్హులను గుర్తించి,నిబంధనల ప్రకారం పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలి తెలిపారు.డిండి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే,ఇప్పటికే అధికారులు బాగా పనిచేస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న కొద్దిపాటి ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 45 గుడిసెలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని,వాటికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగుల లోపు ఉండేలా చూడాలని సూచించారు.పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు పశువైద్య సేవలు,టీకాలు, పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ, పశుపోషణపై అవగాహన కల్పించాలని పాడి,గొర్రెలు,మేకల పెంపకాన్ని ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంచేలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.
హామ్ రోడ్డు పద్ధతిలో నల్లగొండ నుంచి డిండి వరకు డబుల్ రోడ్డు పనులను మొదటి విడతలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రహదారి పూర్తయితే డిండి మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు.డిండి మండల అభివృద్ధే మా లక్ష్యం. రైతులు,మహిళలు, పేదలు,విద్యార్థులు, కార్మికులు,ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఎమ్మెల్యే బాలునాయక్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఎల్పీవో శంకర్ నాయక్,ఎంపీడీఓ వేజన,తహసీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామ కార్యదర్శులు,సర్పంచులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.

- -ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.
- విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా:-డిండి మండలాధ్యక్షుడు
- కళ్ళెం సిద్దు.

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 12: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని సిపిఐ భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆ సంఘం మండల అధ్యక్షులు కళ్ళెం సిద్దు హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదని మరోసారి గుర్తు చేశారు.కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని కొనియాడారు.నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని,విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని,గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు,ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వ ం ద,ం , శ్యా ం సో న్ , న ం జ య్ ం , లోకేష్,రాజు,చందన,హారిక అఖిల,శిరీష,కిరణ్,నాని, చరణ్,జావిద్,దేవిడ్,సందీప్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 13**



కూకట్పల్లి బాలాజీనగర్ డివిజన్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బాలాజీనగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు , రాము ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. భారతమాతకు జై', 'వందేమాతరం అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ ఉత్సాహంగా ముందుకు సాగింది.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు దేశ భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగుతూ భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో మీ వంతు పాత్ర పోషించాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు హర్షణపల్లి సూర్య ప్రకాశరావు, హర్ ఘర్ తిరంగా కో - కన్వీనర్ తోట రమేష్, ఓ బి సి మోర్చా కన్వీనర్ వినోద్ కుమార్ గౌడ్,డివిజన్ నాయకులు భగవంత్ రెడ్డి, ఎం ఎస్ రెడ్డి, గోపి, లహరి, సూరిబాబు, ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, బాల నారాయణ,సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12, 2026:**




ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, మూత్రశాలలు, వసతి, వంటశాల, సామాగ్రి నిల్వ గది, పరిసరాలతో పాటు కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.
అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పూర్తి కాబడిన భోజనశాలను పరిశీలించి విద్యార్థుల సౌకర్యార్థం వినియోగించాలని, అదనపు గదుల పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజనం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, కొనసాగుతున్న అదనపు గదుల పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం అయినందున పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 :**




రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిపేట మండల రాజన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నమిలికొండ శ్రీనివాస్ సోదరుడు నమిలికొండ దేవరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ నమిలికొండ శ్రీనివాస్‌ను ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, "నేనున్నా.. ధైర్యంగా ఉండండి" అంటూ భరోసా కల్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రాణం తీసిన ప్రేమ వ్యవహారం

- ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం
- యువతి మృతి
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు

**పాలకోడేరు ఆగస్టు 12 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**




పశ్చిమగోదావరి జిల్లా పాలకొడేరు మండలం వేంద్ర కాలువలోకి దూకిన కుముదువల్లి గ్రామానికి చెందిన సందీప్, భీమవరంకు చెందిన లలితాంబిక ప్రేమజంట ఆత్మహత్యాయత్నంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. ప్రియురాలు లలితాబింక కు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసి తను ఆ వ్యాధితో చనిపోతుందని ఇద్దరూ కలిసి చనిపోవాలని నిర్ణయించుకుని కాలువలో దూకినట్టు చెబుతున్నాడు ప్రియుడు సందీప్. నీటి ఉధృతిలో లలితాంబిక కొట్టుకుపోగా కాళ్ళకు మట్టి దిబ్బ తగిలి బ్రతికానని స్థానికులు రక్షించారని లలితాంబిక ఏమైందో తనకు తెలియదని చెబుతున్నాడు సందీప్. భీమవరం సమీపంలో పైపుల చెరువు వద్ద యువతి మృతదేహం లభ్యమయింది. ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు ప్రియుడు సందీప్. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కీ.శే. డేవిడ్,కీ. శే.సుశీలమ్మ, 50,వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం

- జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ప్రాంగణం నందు
- అన్నదాతలు :- ప్రభుత్వ ఉద్యోగులు పాలెం సుధాకర్, పాలెం జ్యోతి దంపతులు
- సాఫ్ట్వేర్ ఇంజనీర్ బెంగళూరు,పాలెం రాజు, పాలెం ప్రసన్నకుమారి దంపతులు,

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**



రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ :ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం కె.బుడుగుంట పల్లె గ్రామపంచాయతీ విద్యానగర్ గ్రామ వాస్తవ్యులు మరియు నివాసులు కీ.శే. పాలెం.డేవిడ్, కీ.శే. పాలెం సుశీలమ్మ 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి పెద్ద కుమారుడు ప్రభుత్వ ఉద్యోగు లు పాలెం.సుధాకర్, పెద్ద కోడలు పాలెం. జ్యోతి, దంపతులు చిన్న కుమారుడు బెంగళూరు పట్టణం ప్రముఖ సాఫ్ట్వేర్ ఉద్యోగులు పాలెం.రాజు, చిన్న కోడలు పాలెం.ప్రసన్న కుమారి, దంపతులుమరియు వారి మనవళ్లు, మనవరాళ్లు ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు వారి చేతుల మీదుగా అన్న సంతర్పణం ఏర్పాటుచేసి అందరి ఆకలి తీర్చారు పాలెం వారి కుటుంబ సభ్యులు స్వయంగా అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య పత్రికారంగానికి తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పడం జరిపించారు తెలిపారు

# పోలంపల్లి చెరువు కట్ట పై నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12:**



భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామస్తులు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్య అయినటువంటి జాతీయ రహదారి 63 నుండి పోలంపల్లి గ్రామం వరకు రోడ్డు వెంబడి విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో చీకటి ఉండడంతో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యను పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడంతో బుధవారం రోజున స్తంభాల ఏర్పాటు పనులను విద్యుత్ శాఖ అధికారులు, సర్పంచ్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పోలంపల్లి ఉపసర్పంచ్ కామెరా నరేందర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి --- జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:-ఆగస్టు 12**

- - - విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు

సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ అమలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ,ప్రతి కేసు విచారణ నాణ్యతతో




పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో జశీఅజఱఙ్ఱశీఅ =ఖ్వ పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్ధాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూవివాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,రాములు, రవికుమార్ ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,శ్రీనివాస్,కరుణాకర్, రాజ్ కుమార్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు,ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్ష నేత్ర లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు

**జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 12 : (కోహెడ ప్రసాదరావు)**

సురక్ష నేత్ర లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఇది నేరని నియంత్రణలో ప్రభుత్వ పాత్ర పోషిస్తుందని ఏసిపి సదానందం అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామం లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

సిద్దిపేట్ జిల్లాలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తోందని ఈ సందర్భంగా ఏసీపీ సదానందం అన్నారు. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో "సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను హుస్నాబాద్ ఏసిపి సదానందం ప్రారంభించారు.

బస్వాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ



కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు ఏసిపి సదానందం కోహెడ ఎస్సై అభిలాష్ వివరించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రజల సహకారంతో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని హుస్నాబాద్ ఏసిపి తెలిపారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.



డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 112 ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని హుస్నాబాద్ ఏసీబీ కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం మరియు రాంగ్ రూట్ ప్రయాణాలను నివారించాలని సూచించారు

ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ అభిలాష్ విలేజ్ విపిఓ మోహన్ గ్రామ సర్పంచ్ గ్రామస్తులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల కు అండగా ఎన్. జి. ఓ, జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం

- కడు పేదరిక విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత
- పాలెం డేవిడ్ సుశీలమ్మ సేవా ట్రస్ట్ అధినేతలు చైర్మన్,
- ప్రభుత్వ ఉద్యోగులు పాలెం సుధాకర్, వైస్ చైర్మన్ జ్యోతి దంపతులు
- ప్రధాన కార్యదర్శి పాలెం రాజు, ప్రసన్న కుమారి దంపతులు

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 12 రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ :**

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు




మండలం కే బుడుగుంట పల్లె గ్రామపంచాయతీ విద్యానగర్ వాస్తవ్యులు మరియు నివాసులు కీ. శే.పాలెం. డేవిడ్ కీ. శే.సుశీలమ్మ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి పేరున సేవా ట్రస్ట్ ప్రారంభించి మొదటగా మారుమూల ప్రాంతాన్ని సందర్శించి ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02,హెచ్. డబ్ల్యు హరిజనవాడ,మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ను సందర్శించి తల్లికి వందనం అందని కడు పేదరిక విద్యార్థులను గుర్తించి నోటు పుస్తకాలు అందించి ప్రతి సంవత్సరం పాలెం డేవిడ్, సుశీలమ్మ సేవా ట్రస్టు ద్వారా పాఠశాలకు అండగా నిలుస్తామని సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ఎన్. జి. ఓ, ద్వారా ప్రభుత్వ పాఠశాల ను పరిచయం చేసిన చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల కు విద్య అవసరాల సామాగ్రిని అందించుటకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాల విద్యాసామగ్రి నోటు పుస్తకాలు అందజేయుటకు అవకాశం కల్పించిన ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగిపోగు.పవిత్ర వారికి అవకాశం కల్పించినందుకు విద్యార్థుల ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను పరిచయం చేసిన చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి వారికి పాలెం డేవిడ్ సుశీలమ్మ సేవా ట్రస్టు అధినేతలు పాలెం సుధాకర్ జ్యోతి దంపతులు పాలెం రాజు ప్రసన్న కుమారి దంపతులు పాలెం డేవిడ్ సుశీలమ్మ సేవా ట్రస్ట్ గౌరవాధ్యక్షులు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైస్తవ భూముల్లో అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను అరికట్టాలి

**దొనకొండ ఆగస్టు 12 జనసముద్రం :**

మండల కేంద్రంలో ఏబీ ఎం చర్చి




దొనకొండ ఫీల్డ్ నందు గల బాప్టిస్ట్ క్రైస్తవ ఆస్తులను అక్రమ ఆక్రమణల నుండి రక్షించుటకు స్థానిక చర్చి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష రెండవ రోజునకు చేరినది. ఈ క్రైస్తవ ఆస్తులు పేద ప్రజలకు స్కూల్స్, హాస్పిటల్స్, మరియు హాస్టల్స్ నిర్మించి సమాజంలో ఉచిత సేవకొరకు ఉపయోగించుటకు మిషనరీస్ ఏర్పాటు గావించారు.కానీ ఈనాడు ఈ ఆస్తులు ఆక్రమణకు యధేచ్ఛగా గురివుతున్నాయి ముఖ్య మంత్రి దృష్టికి మరియు కలెక్టర్ దృష్టికి మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి రావాలని మరియు ఈ ఆస్తులను రక్షించుటకు తమ సహాయం అందించ గలరని తమ యొక్క దృష్టి కి రావలెనని ఈ మా శాంతి యుత దీక్ష ఉద్దేశ్యం మద్రాసు హై కోర్ట్ వారు సి ఎస్ నెంబర్ 124/1994 తీర్పు నందు పి ఏ బి సి మరియు ఏబిఎఫ్ఎంఎస్ వారి ఎస్ఏఎల్ఈ డిఈఈడిఎస్ ఏవి చెల్లవని తెలిపి యున్నారు.ఈ బాప్టిస్ట్ చర్చి ప్రాపర్టీస్ తిరిగి పొంది పూర్వ వైభవాన్ని పొందడమే లక్ష్యంగా ఈ దీక్ష కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో నూనె సుదీర్ గుంటు జాకబ్ కే ఐజాక్ డయాన్ మల్లెల ఆనంద్ కుమార్ కే మోహన్ రావు ఉప్పలపాటి కిషోర్ ఎం సంతోష్ ఎం కొండయ్య ఎన్ జాన్ వై నాగరాజు కే మదన్ ఎనుబరీ అబెద్నేగో ఎం కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**అర్ధవీడు ఆగస్టు 12 (జన సముద్రం న్యూస్)**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఒంగోలులోని డాక్టర్ పి. ఆనంద్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.

అండర్--17 బాలుర కబడ్డీ విభాగంలో పి. హరికృష్ణ, వి. రంగనాయకులు, వాలీబాల్ విభాగంలో షేక్ సత్తార్, డి. అభిషేక్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే అర్ధవీడు గ్రామానికి చెందిన షేక్ రహీం అండర్--23 వాలీబాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాజర్ బాబు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, గ్రామ ప్రజలు అభినందించారు.

# చెరుకు ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలి రైతులకురవాణాచార్జీలు చెల్లించాలని




JUVVADI N. KRISHNA RAO
Date: 12-8-2026
[illegible]
JUVVADI N. KRISHNA RAO
Ex. Chairman
Sri Laxminarsimha Swamy Devasthanam
Dharmapuri, Jagtial Dist (T.S)

- మంత్రి శ్రీధర్ బాబును కోరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జు వ్వడి కృష్ణారావు

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి ఎన్డీఎస్ఎల్ సభా సంఘం చైర్మన్ దుద్దిల శ్రీధర్ బాబును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈరోజు హైదరాబాదులోని గాంధీభవన్ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా లో కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు ఇటీవల కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు ఘాజంగి నందయ్యతో కలిసి జువ్వాడి కృష్ణారావు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాల అమలుతీరును పరిశీలిస్తూ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లతో నిర్వహించిన పునఃశ్చరణ కార్యక్రమశీ సందర్భంగా స్థానిక చెరుకు రైతుల విన్నపం మేరకు ఆరోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని జువ్వడి కృష్ణారావు రైతులకు హామీ ఇచ్చారు ఈరోజు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు చెరుకు రైతులకు ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు పండించిన రైతులు దూర ప్రాంతంలో ఉన్న కామారెడ్డి ఫ్యాక్టరీకి తరలించడానికి రవాణా చార్జీలు భారమయ్యాయని అదేవిధంగా చక్కెర రికవరీ శాతం కూడా తగ్గుచున్నదని కాబట్టిటన్నుకు 400 రూపాయలు రవాణచార్జీలు చెల్లించాలని కోరారు ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని వెంటనే తెరిపించడానికి చర్యలు తీసుకోవాలని జవ్వాడి కృష్ణారావు మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రికి పరిస్థితి విన్నవించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పినట్టు కృష్ణారావు పేర్కొన్నారు

# ఆలయ భూముల రక్షణకై ఆమరణ నిరాహార దీక్ష

- మహా రుద్రసేన వ్యవస్థాపకులు కొండా చరణ్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 12 బ్యూరో చీఫ్ ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

భద్రాచలం నియోజకవర్గం

చర్ల మండలంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమణ దారుల నుండి స్వాధీన పరుచుకోవాలని

అక్రమ కట్టడాలను కూల్చివేయాలని

దేవాలయానికి చెందిన ప్రభుత్వ భూమిని ఆక్రమించిన నీచులను చట్టపరంగా శిక్షించాలి

అక్రమంగా నిర్మించిన ఇళ్లకు ఇచ్చిన కరెంటు మీటర్లను రద్దు చేసి తొలగించాలి



రెండు సంవత్సరాలుగా ఈ సమస్యను పరిష్కరించకుండా హిందూవుల మనోభావాలను దెబ్బతీసిన స్థానిక చర్ల ఎమ్మార్వో హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని మహా రుద్రసేన వ్యవస్థాపకులు కొండా చరణ్ దీక్ష చేపట్టారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, భద్రాచలం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల విలువచేసే దేవాలయాల భూములు ఆక్రమణకు గురైనాయని పట్టించుకునే నాధుడు లేక విలువైనహిందూ దేవాలయాల భూములు, ఆ భూములలో అక్రమంగానిర్మించిన పెద్ద పెద్ద భవంతులు ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ పట్టించుకోకపోవడం, దేవాలయాల భూములు ఖాళీ చేయించమని న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చినప్పటికీప్రజా ప్రతినిధుల అండ లేకపోవడంతో వివిధ దేవాల యాల విలువైన భూములు ఇంకా ఆక్రమణలోనే కొనసాగుతున్నాయని దేవాలయాల ఆస్తుల విషయంలో ఎండోమెంట్ అధికారులు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దేవాలయాల ఆస్తులను కాపాడాలని హిందూ భక్తులు కోరుతున్నారు.

# .సీతక్క అంతిమయాత్రలో పాల్గొన్న అభిమానులు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగష్టు 12,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామం లో సీతక్క ర్యాలీలో పాల్గొన్న సీపీఐ ఎంఎల్ పార్టీ శ్రేణులు,

ప్రతిఘటన యోధురాలు కామ్రేడ్ సీతక్క భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం కన్నాపురం లోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ఉంచారు, ఆమె భౌతిక కాయ సందర్శనకు వందల మంది ఆదివాసీలు, ప్రజలు హాజరై సీతక్కకు నివాళులు, జోహార్లు అర్పించారు. ఏజన్సీలో గిరిజనుల హక్కుల కోసం సీతక్క చేసిన పోరాటాలను,భూముల కోసం సాగించిన ఉద్యమాలను వివరించారు. అటవి పుత్రులను అడవి నిండి వారి భూముల నుండి నిర్వాసితులను చేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా సీతక్క స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించడమే అక్కకు అర్పించే నివాళులన్నారు. సీతక్క అమర్ హై, అమర వీరులకు జోహార్లు, అమర వీరుల ఆశయాలను సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సీతక్క అంతిమ యాత్ర మెయిన్ రోడ్డు




పై నిర్వహించారు. యు వెంకటేశ్వరరావు కారం రాఘవ కెవి రమణ సరియం రామ్మోహన్ వెట్టి భారతి పి. లత బి వెంకట్రావు పి నాగేశ్వరరావు ఎన్ శ్రీమన్నారాయణ ఈ మల్లిక యు ఎసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు, ఆగస్టు 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



బుధవారం తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పలు విషయాలను చర్చించారు . ఈ సందర్భంగా నెల్లూరు నగరంలో ఇటీవల వరుసగా నమోదవుతున్న అక్రమ కేసులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు తదితర అంశాలను చంద్రశేఖర్ రెడ్డి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారుప్రజా సమస్యలపై రాష్ట్ర స్థాయిలో అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పోరాట పటిమను వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించారు.రాబోయే శాసనమండలి సమావేశాల్లో ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తడంతో పాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ముందుకు సాగాల్సిన విధానంపై వైయస్ జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# శివ పరాశక్తి పీఠంలో వైభవంగా అమావాస్య పూజలు ఘనంగా అన్నాభిషేకం నేత్రపర్వంగా సప్త హారతులు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ అమావాస్య పుణ్యదినాన్ని పురస్కరించుకుని రాచర్ల బొప్పాపూర్‌లోని శివ పరాశక్తి పీఠంలో పరమశివునికి విశేష పూజా కార్యక్రమాలు, అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, తాంత్రిక పూజా విధానాల నడుమ శివయ్యకు పంచామృతాభిషేకం, గంధాభిషేకం, భస్మాభిషేకం నిర్వహించారు. అమావాస్య ప్రత్యేకతను పురస్కరించుకుని స్వామివారికి విశేషంగా అన్నాభిషేకం చేయడం భక్తులను ఆకట్టుకుంది.

అభిషేక కార్యక్రమాల అనంతరం స్వామివారికి సప్త హారతులు సమర్పించారు. దివ్య మంగళహారతుల సమయంలో పీఠ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారుమోగింది. భక్తులు భక్తి భావంతో హారతులు వీక్షించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ ప్రత్యేక పూజా మహోత్సవంలో పాల్గొనడానికి



పరిసర ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

కార్యక్రమానంతరం శివ పరాశక్తి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మనోహర్ రాజు గురూజీ భక్తులందరికీ అనుగ్రహ ఆశీస్సులు అందజేశారు. వేద పండితులు బుగ్గ కృష్ణమూర్తి, పాండురంగం భక్తులపై పరమశివుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు.



పీఠంలో నిర్వహించిన ఈ అమావాస్య పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని, భక్తి పరవశాన్ని కలిగించాయని నిర్వాహకులు తెలిపారు

# కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్టీఐకి తూట్లు..!

- నెల రోజులు దాటినా సమాచారం ఇవ్వకపోవడంతో సెక్షన్ 19(1) కింద అప్పీల్ చేసిన శ్రీకాంత్ గుప్తా
- చట్టాన్ని ఉల్లంఘిస్తే బాధ్యత తప్పదని హెచ్చరిక

కడ్తాల్ న్యూస్ ( ఆగస్టు 12 ) జనసముద్రం

కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం--2005 అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్టీఐ చట్టం కింద శ్రీకాంత్ గుప్తా దాఖలు చేసిన సమాచార దరఖాస్తుకు నిర్ణీత గడువు దాటినా సమాచారం అందకపోవడంతో, ఆయన సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ దాఖలు చేశారు.

ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం సాధారణంగా దరఖాస్తు అందిన తేదీ నుంచి 30





రోజుల్లోగా సమాచారం అందించాల్సి ఉంటుంది. నిర్ణీత గడువులో సమాచారం అందకపోతే, దరఖాస్తుదారుడు సెక్షన్ 19(1) కింద మొదటి అప్పీల్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు.

### "సమాచారం ఇవ్వాల్సిందే" -- శ్రీకాంత్ గుప్తా

ఈ సందర్భంగా శ్రీకాంత్ గుప్తా మాట్లాడుతూ.. ప్రజలు తమ హక్కుగా కోరుతున్న సమాచారాన్ని అధికారులు చట్టబద్ధమైన గడువులో అందించాల్సి ఉంటుందని అన్నారు. నెల రోజులు దాటినా సమాచారం ఇవ్వకపోవడంపై సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆర్టీఐ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా చట్టప్రకారం పరిష్కరించాలని, లేదంటే అవసరమైన తదుపరి అప్పీల్ ప్రక్రియను కూడా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

### సెక్షన్ 20 కింద జరిమానాకు అవకాశం

సమాచారం ఇవ్వడంలో ఎలాంటి సముచిత కారణం లేకుండా ఆలస్యం చేసినట్లు సంబంధిత విచారణలో తేలితే, ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం ప్రజా సమాచార అధికారిపై రోజుకు రూ.250 చొప్పున, గరిష్ఠంగా రూ.25,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులను పరిశీలించి, చట్టప్రకారం సమాచారం అందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ గుప్తా కోరారు.

"సమాచార హక్కు ప్రజల హక్కు. ఆ హక్కును నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తాం" అని శ్రీకాంత్ గుప్తా పేర్కొన్నారు.

# ఊరి నడిబొడ్డున డంపింగ్ యార్డ్...



-- మండల కేంద్రంలో ఇదేమి స్వచ్ఛాంధ్ర...

-- ముక్కులు మూసుకుంటున్న గ్రామస్తులు...

-- పాఠశాలలు, అంగన్‌వాడీలతో పాటు గహాల్లో ప్రజల ఇక్కట్లు

-- చివరకు మూగజీవాలు తాగే చెరువుల్లో కూడా వ్యర్థాలు...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.12.

ఊరి నడిబొడ్డున డంపింగ్ యార్డ్‌తో గ్రామస్తులు





ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ఊరి బయట ఉండే డంపింగ్ యార్డును గ్రామ నడిబొడ్డున డంపింగ్ యార్డును నిర్వహిస్తున్న ఇదేమి స్వచ్ఛాంధ్ర అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. భోజనం చేయాలన్నా ముక్కులు మూసుకుని తినవలసిన దుస్థితి దాపురించిందని వాపోతున్నారు. వ్యర్థాలను కాల్చేటపుడు వచ్చే పొగతో దుర్వాసనతో పాటు ఊపిరి తిత్తుల వ్యాధులు దాపురిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ వెనుకే ఈ తతంగం నడుస్తున్నా...పట్టించుకునే నాధులెవరూ లేకుండా పోయారు. ఈ చుట్టుపక్కల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ, గహాల్లో ప్రజల ఇక్కట్లు అధికారులకు కనబడటం లేదదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకు మూగజీవాలను సైతం వదలకుండా అవి తాగే చెరువుల్లో కూడా వ్యర్థాలతో పూడ్చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా...పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా ఈ డంపింగ్ యార్డ్‌ను గతంలో ఊరి బయట నిర్వహించే విధంగానే అక్కడికి మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేని పక్షంలో పోరాట బాట పడతామని చెప్పారు.

### పిల్లలకు ఊపిరి ఆడటం లేదు... -- షహీనా

మా ఇళ్లకు అతి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాలను తగులబెట్టడంతో పిల్లలు, వద్ధులు, బాలింతలు, గర్భిణీలకు ఊపిరి ఆడటం లేదు. ఆ పొగ ఇళ్లల్లోకి చొరబడిపోతుంది. ఆ పొగ నుంచి వచ్చే దుర్వాసనతో జబ్బులు వస్తున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా...స్పందన లేకుండా పోయింది.

### ఇదేం స్వచ్ఛాంధ్ర... -- భూలక్ష్మి

ఊరి మధ్యలో నివాస యోగ్యంగా ఉన్న నడి బొడ్డున డంపింగ్ యార్డ్‌ను నిర్వహించే ఇంత దారుణమైన స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏ గ్రామంలో ఉండదు. అసలు ఊరి బయట గతంలో ఉండే ఈ డంపింగ్ యార్డును మా ప్రాణాలు తీయటానికి ఎందుకు మార్చారు. ఇప్పటికైనా ఈ డంపింగ్ యార్డును ఊరి బయటకు మార్చకపోతే ఉద్యమం తప్పదు.

# ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:- ఆగస్టు 12

శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు



ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జగిత్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు తదితర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్ మరియు శిక్షణ పొందిన పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.



ప్రజలు తమ పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు, బ్యాగులు, పార్సిళ్లు లేదా ఇతర వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి గారు సూచించారు. అనుమానాస్పద వస్తువులను స్వయంగా పరిశీలించకుండా, వాటికి దూరంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు

ఈ తనిఖీల్లో, బాంబ్ డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 2 నెలల పాటు ఎయిడ్స్ నియంత్రణ అవగాహన

- హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి




భీమవరం ఆగష్టు 12 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్

పశ్చిమగోదావరి జిల్లాలో 2 నెలల పాటు ఎయిడ్స్ నియంత్రణ, అవగాహనపై కళా జాతాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం హెచ్ఐవి "ఎయిడ్స్ అవగాహన అందరి బాధ్యత" గోడ పత్రికను కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ చాలా వరకు అదుపులో ఉందన్నారు. రెండు నెలల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన, చికిత్సలపై కళ జాతాల ద్వారా విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. సమాజంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు కోట్లాది రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. భీమవరం నియోజక వర్గంలో గత రెండు సంవత్సరాలలో రూ 8 కోట్ల సీఎం రిలీఫ్ నుండి పేదలకు వైద్యం నిమిత్తం అందించడం జరిగిందన్నారు.

### కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ

ఈ ప్రచార కార్యక్రమం ద్వారా హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. యువత హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖాధికారులు, 102 సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12, 2026:





జిల్లాలో నెలకొన్న భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూసమస్యపై విచారణ నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం కోటపల్లి మండల తహసీల్దార్‌తో కలిసి మండలంలోని ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం సరఫరాపై వివరాలను పరిశీలించి రేషన్ డీలర్లకు బియ్యం సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పిడిఎస్ బియ్యం సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తూ, అవసరమైన మేరకు సకాలంలో సరఫరా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలి

అర్ధవీడు ఆగస్టు 12 (జన సముద్రం న్యూస్)







ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వర్షపాతాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. అర్ధవీడు మండలంలోని కాకర్ల, నాగులవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించింది.

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, రమేష్ రైతులకు పలు సూచనలు చేశారు. సకాలంలో వర్షాలు కురవకపోతే తక్కువ కాలపరిమితి కలిగిన మినుములు, పెసర, బొబ్బర్లు వంటి పప్పుధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

ప్రతి గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటల్లో బెట్ట పరిస్థితులు కనిపిస్తే నివారణకు 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలపై రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు.

# సకల కళల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా వలస సుభాష్ చంద్రబోస్

## --సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 12:
( కోహెడ ప్రసాదరావు)



హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సకల కళల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా వలస సుభాష్ చంద్రబోస్ నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా హాజరైన కళాకారులు రాష్ట్ర కన్వీనర్ గా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెల్ల గ్రామానికి చెందిన సంఘ సేవకులువలస సుభాష్ చంద్రబోస్ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ భూపతి వెంకటేశ్వర్లు వలస సుభాష్ చంద్రబోస్ ఏకగ్రీవ ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, తనను ఎన్నుకున్నందుకు కళాకారులకు ధన్యవాదాలు తెలియ చేస్తూ, తెలంగాణలోని వివిధ కళారూపాలు, జానపద కళలు, కళాకారుల సంక్షేమం, కళల పరిరక్షణ కై సకల కళల జేఏసీ నిరంతరం ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు.

కళాకారుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలన్నారు.

తెలంగాణలో జానపద కళల పరిరక్షణ, అభివృద్ధి కోసం తెలంగాణ జానపద అకాడమీని ఏర్పాటు చేయాలని, అలాగే తెలంగాణ జానపద యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సకల కళల జేఏసీ డిమాండ్ చేసింది. అదేవిధంగా రాష్ట్రంలోని జానపద మరియు సకల జ కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అర్హులైన కళాకారులకు వృద్ధాప్య పింఛన్లు అందించాలని కోరారు. కళాకారుల సంక్షేమం కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలి కనుమరుగవుతున్న జానపద కళారూపాలను పరిరక్షించి, భావితరాలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

ఈ నెల 15వ తేదీ నుంచి అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు వృద్ధాప్య పింఛన్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

సెప్టెంబర్ మాసం లో సకల కళారూపాలతో రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. జానపద కళల పరిరక్షణ, కళాకారుల హక్కులు, తెలంగాణ జానపద అకాడమీ మరియు తెలంగాణ జానపద యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ బస్సు యాత్రలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల కళాకారులు, సాంస్కృతిక సంఘాలు, కళా వేదికలు, ప్రజా సంఘాలను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. తెలంగాణ కళాకారుల గొంతుకగా సకల కళల జేఏసీ పనిచేస్తుందని, కళల పాటు కళాకారుల గౌరవం, గుర్తింపు, సంక్షేమం కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వలస సుభాష్ చంద్రబోస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన పలువురు కళాకారులు, సాంస్కృతిక ప్రతినిధులు మరియు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాల గ్రౌండును సొంత నిధులతో శుభ్రపరిచిన పోలీష్ వారు.





లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 13

లక్కిరెడ్డిపల్లి స్థానికంగా ఉన్నటువంటి అంబేద్కర్ గురుకుల పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి చక్రి నాయక్ ఆధ్వర్యంలో సందర్శించిన ఎస్సై గోల్కొండ శోభ సీఐ కృష్ణం రాజు నాయక్ సహకారం తో స్కూల్ ఆవరణంలో ఉన్న చెట్లను సొంత నిధులతో జెసిపి తో పీకించడం జరిగినది గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల ఆవరణం అడవి ల ఉన్న ప్రాంతన్ని జె సి బి. పెట్టించి పూర్తిగా చెట్లను తొలగించి చదును చేయించిన పోలీస్ శాఖ వారికీ స్కూల్ పిల్లలు టీచర్లు ధన్యవాదాలు తెలియజేశారు ఎస్ఐ శోభ మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో ఉండి బాగా చదువుకుని మీ తల్లిదండ్రులకు మీకు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు పిల్లలందరూ నిజజీవితంలో మంచి ఆలోచన కలిగి ఉండి తోటి సమాజానికి ఉపయోగపడాలి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలి అని ఆమె తెలియజేశారు. ఈరోజు మీరు విద్యార్థులు రాబోయే రోజుల్లో ఈ సమాజానికి పెద్ద సంపదలాంటివారు కావున ఈ దేశానికి మీరు మీ మేధాశక్తి చాలా అవసరం కనుక శ్రద్ధతో చదివి మీ తెలివితేటలు మీరు చదువుకున్న ఆ చదువు ఈ సమాజానికి ఈ దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఎస్ఐ శోభ తెలిపారు

మండల విద్యాశాఖ అధికారిగా మాట్లాడుతూ గత సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు అందరూ కూడా పాస్ కావడం జరిగింది. ఈసారి కూడా ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాస్ అవ్వాలని ఇప్పటినుంచే మీరు చక్కని ప్రణాళిక తయారు చేసుకొని చదవాలని తెలియజేశారు. ఈ పాఠశాలకు కావలసిన సౌకర్యాలు పోలీసు వారు చొరవ తీసుకోవడం చాలా గొప్ప అంశం అదే విధంగా గ్రౌండ్ అంతా క్లీన్ చేసి ఇంతమంది విద్యార్థులకు మంచి ఆట స్థలాన్ని తయారు చేయడానికి సహకరించిన ఎస్ఐ శోభా కి కృతజ్ఞతలు తెలియజేశాడు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజుల శిక్షణ



తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 12/ జనసముద్రం న్యూస్ :

స్థానిక రఘుదేవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'జ్ఞానజ్యోతి' 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజుల వృత్తి అంతర శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా ఎంఈఓ కె. స్వామి నాయక్, వెన్యూ ఇన్‌ఛార్జ్‌గా శ్యామలాదేవి వ్యవహరించగా.. ఐసీడీఎస్ సూపర్వైజర్ అచ్చమ్మ, ఆర్‌పీలు వెంకటేశ్వర్లు, రమాదేవి, బి. సత్యనారాయణ హాజరయ్యారు. అంగన్వాడీల్లో పిల్లల అభ్యసన పద్ధతులు, బోధనా వ్యూహాలు మరియు వివిధ సామాజిక అంశాలపై టీచర్లకు అవగాహన కల్పిస్తారు. అంగన్వాడీలతో పాటు ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల నమోదును పెంచడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అధికారులు తెలిపారు. శిక్షణా



తరగతుల నిర్వహణను ఐసీడీఎస్ సీడీపీఓ డి. సంధ్యారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించగా, మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాస కొరత తో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు.

## -పశువులను పోషించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు.

**-మండలాల వారీగా పశుగ్రాస డిపోలు ఏర్పాటు చేయాలి.**
**- మండల వారీగా పశు గ్రాస కొరత తీవ్రంగా ఉందని లక్ష్మణ్ మూర్తి డిమాండ్.**
**-పశుసంపద రక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.**



కుందుర్పి ఆగస్టు 12 (జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పశుగ్రాస కొరత తీవ్రమైందని మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట సమితి కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. పొలాల్లో పచ్చిగడ్డి అందుబాటులో లేక రైతులు తమ పశువులను పోషించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనేక గ్రామాల్లో రైతులు పశువులకు గడ్డి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు.

వర్షాభావం కారణంగా పచ్చిక బయళ్లు ఎండిపోవడంతో పశువులకు సహజసిద్ధమైన మేత దొరకడం లేదన్నారు. గడ్డి లభించకపోవడంతో రైతులు పొలాల్లో మిగిలిన ఎండిన అవశేషాలను సేకరించి పశువులకు ఆహారంగా అందిస్తున్నారని తెలిపారు. అయితే అవి సరిపడా పోషకాలు కలగకపోవడంతో వశువులఆరోగ్యం దెబ్బతింటోందని పేర్కొన్నారు. పశుగ్రాస కొరత ప్రభావం పాల ఉత్పత్తిపై పడుతోందని లక్ష్మణమూర్తి తెలిపారు. పాలిచ్చే ఆవులు, ఎద్దులు, గేదెలు సరైన మేత అందక బలహీనపడుతున్నాయని చెప్పారు. దీనివల్ల పాల ఉత్పత్తి తగ్గి రైతుల ఆదాయం క్షీణించే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాలు అమ్మకంపై ఆధారపడే కుటుంబాలకు ఇది పెద్ద దెబ్బ అవుతుందని అన్నారు.

గొర్రెలు, మేకలు పెంచుకుని జీవనం సాగించే పేద కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. పచ్చిక లేకపోవడంతో గొర్రెల కాపరులు కిలోమీటర్ల దూరం మేత కోసం తిరగాల్సి వస్తోందని చెప్పారు. కొంతమంది దీని వలన పశువులను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇది వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.

జిల్లాలో కరువు పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశముందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని కోరారు. మండలాల వారీగా పశుగ్రాస అవసరాలను అంచనా వేసి అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్మణమూర్తి డిమాండ్ చేశారు. అవసరమైన ప్రాంతాల్లో ఉచితంగా లేదా సబ్సిడీపై పశుగ్రాసం అందించాలని కోరారు. రైతులు మార్కెట్ ధరలకు గడ్డి కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వ సహాయం అత్యవసరమని తెలిపారు.

పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పశువులకు నీరు దొరకడం కష్టమైందన్నారు. గ్రామాల వద్ద తాత్కాలిక నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి నిరంతర నీటి సరఫరా కల్పించాలని సూచించారు.

కేవలం వర్షాల కోసం ఎదురుచూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని లక్ష్మణమూర్తి కోరారు. కరువు పరిస్థితులు తీవ్రమయ్యే ముందు మేత నిల్వలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులకు ఎండుగడ్డి నిల్వలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి పశువుల పరిస్థితిని పరిశీలించాలని ఆయన కోరారు. బలహీనపడిన పశువులకు వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అవసరమైన మందులు, పోషకాహార మిశ్రమాలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.

మూగజీవాలను పోషిస్తున్న రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని ఆయన అన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతు కుటుంబాల ఆదాయం నిలకడగా ఉంటుందని చెప్పారు.

పశుగ్రాస కొరత కారణంగా అనేక గ్రామాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. పశువులను పోషించేందుకు అప్పులు తీసుకుంటున్న కుటుంబాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే పశు సంపద నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

జిల్లాలోని కుందుర్పి, కళ్యాణదుర్గం, బెలుగుప్ప, కనేకల్ తదితర మండలాల్లో గడ్డి కొరత ఎక్కువగా కనిపిస్తోందని లక్ష్మణమూర్తి తెలిపారు. రైతులు సమీప జిల్లాల నుంచి గడ్డి తెప్పించుకోవాల్సి వస్తోందన్నారు. రవాణా ఖర్చులు అధికంగా ఉండడంతో చిన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

పాల ఉత్పత్తి తగ్గితే పాడి పరిశ్రమపై కూడా ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు. పాల సేకరణ కేంద్రాలకు సరఫరా తగ్గే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావం పాల వినియోగదారులపై కూడా పడవచ్చని తెలిపారు.

గొర్రెల కాపరుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని లక్ష్మణమూర్తి కోరారు. మేత కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పశువుల రవాణాకు అవసరమైన అనుమతులు సులభతరం చేయాలని అన్నారు.

పశుగ్రాస కొరతతో పాటు పశువుల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. సరైన పోషకాహారం లేకపోవడంతో పశువుల బరువు తగ్గుతోందన్నారు. పాలు ఇచ్చే సామర్థ్యం తగ్గడమే కాకుండా సంతానోత్పత్తిపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.

రైతులకు అత్యవసర సహాయ ప్యాకేజీ ప్రకటించాలని లక్ష్మణమూర్తి డిమాండ్ చేశారు. గడ్డి కొనుగోలుకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రత్యేక సబ్సిడీ ఇవ్వాలని సూచించారు.

గ్రామ పంచాయతీలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పశుగ్రాస సేకరణ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పంట అవశేషాలను సక్రమంగా నిల్వ ఉంచే విధానాలను ప్రోత్సహించాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధ చర్యలు అవసరమని పేర్కొన్నారు.

పశుగ్రాస కొరతను విపత్తుగా పరిగణించి ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని లక్ష్మణమూర్తి కోరారు. మండల స్థాయిలో నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి అవసరమైన సమాచారాన్ని అందించాలని అన్నారు.

మండల లో వర్షాభావం కొనసాగితే వ్యవసాయంతో పాటు పశుసంపద రంగం కూడా తీవ్ర సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రైతులు, గొర్రెల కాపరులు, పశు పోషక కుటుంబాల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిస్థితి మరింత దిగజారకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని లక్ష్మణమూర్తి విజ్ఞప్తి చేశారు.

# నరసాపురం బస్టాండ్ ప్రాంతంలో పంటకాలువ ప్రక్షాళన అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

**-డిస్టిక్ కమిటీ చైర్మన్, ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్**
**-గుబ్బల మర్రాజు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**







నరసాపురం ఆగష్టు 12 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్

నరసాపురం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో పంటకాలువ ప్రక్షాళన పనులు చేపట్టారు. గత రెండు నెలల నుంచి జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగానే బస్టాండ్ ప్రాంతంలో యంత్రాలు ఇరువైపుల నుంచి పనులు చేసే వెసులుబాటు లేక పంటుపై హిటాచి 200 యంత్రం సహాయంతో కాలువలో పేరుకుపోయిన పూడిక, రెండు అడుగుల లోతు 500 మీటర్ల పొడవునా చెత్తను, మట్టిని పూర్తిగా తొలగించి నీటి పారుదల సక్రమంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిల్లా కమిటీ చైర్మన్, ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు తెలిపారు. నరసాపురం నియోజకవర్గం లో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులుఅభివృద్ధినినిరంతరంనియోజకవర్గంలో పరుగులు పెట్టిస్తున్న బొమ్మిడి నాయకర్ కృషితో ఈపనులనువేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో కాలువ పనులు జరగలేదని ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చొరవతో అభివృద్ధి పనులు నాణ్యతప్రమాణాలతోచేస్తున్నామనిఅన్నారు. అదేవిధంగా బస్టాండ్ ప్రాంతం ఇరువైపులా దుకాణాలు ఉండడం వల్ల ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు టెక్నికల్ ప్రాబ్లెమ్ వల్ల పనులు ఆలస్యమైందని అవన్నీ సక్రమంగా పూర్తిచేసి పనులు ముందుకు సాగిస్తున్నామని తెలిపారు. ఈ పనులకు దుకాణదారులు సైతం సహకరించారని వారికి ధన్యవాదాలు గుబ్బల మార్రాజు తెలిపారు. ఈ పనులను బుధవారం ఉదయం ఇరిగేషన్ డి యి సిహెచ్ వెంకటనారాయణ పర్యవేక్షించి అభివృద్ధి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు త్రాగునీరు అందించడమే లక్ష్యమని గుబ్బల మార్రాజు తెలిపారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించండి

## --తాసిల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి

జన సముద్రం న్యూస్ కోహెడ, ఆగస్టు 12
:( కోహెడ ప్రసాదరావు)



ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా, వాటికి సర్వే నిర్వహించి హద్దులు పెట్టీ, చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసిల్దార్‌లనుఆదేశించారు. సిద్దిపేటజిల్లారాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని 265 సర్వే నెంబర్ లో గల 6 ఎకరాలు, రాయపోల్ మండల కేంద్రంలోని 729 సర్వే నంబర్ లో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో అన్ని మండలాల్లో ప్రభుత్వ స్థలాల రికార్డు లను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఆ ప్రాంతంలో ప్రభుత్వం స్థలం ఎంత, ఎంత ఆక్రమణకు గురైన పూర్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి చుట్టూ పకడ్బందీగా సర్వే నిర్వహించి హద్దులు పెట్టుకుని చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని తహసీల్దారులను ఆదేశించారు.

ప్రభుత్వస్థలాలుఅన్యాక్రాంతంకాకుండాచూడాలన్నారు. అక్రమంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కై ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన స్థలం అవసరం పడిన పక్షంలో అలాగే మండలంలో తహసిల్దార్, పోలీస్, ఇతరత్రా భవన నిర్మాణాలకు ఈ సర్వే నంబర్ లలో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని కోరారు.

కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణ మోహన్, సర్వే, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన నాగుర్ల వెంకటేశ్వర్లు



**ఎల్కతుర్తి, ఆగస్టు 12(జనసముద్రం)**

ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులునాగుర్లవెంకటేశ్వర్లుబుధవారం ఎల్కతుర్తిలోని ఆయననివాసానికివెళ్లిపరామర్శించారు. ఈ సందర్భంగా సంతాజి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాగుర్ల వెంకటేశ్వర్లు, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి, ప్రముఖ వ్యాపారవేత్త కౌడగాని రాంబాబు, నాయకులు హింగె భాస్కర్, జూపాక భాస్కర్, శంకర్, రాములు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మేలే కసిరెడ్డి నారాయణరెడ్డి



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కీలక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగాకలిసినఎమ్మెల్యే,నియోజకవర్గంలోని మౌలిక వసతులు, పేదల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు సమర్పించారు. ఆమనగల్లు, కల్వకుర్తి కి రూ. 80 కోట్ల నిధులుఆమనగల్లు, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యు జి డి) పనులకు మొత్తం రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇందులో ఆమనగల్లు మున్సిపాలిటీకి రూ. 30 కోట్లు, కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లకు విజ్ఞప్తికల్వకుర్తి నియోజకవర్గంలో పేదలు, లంబాడీ కుటుంబాలు అధికంగా ఉన్న నేపథ్యంలో గృహ అవసరం కూడా ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

గ్రామాలకు రూ. 50 కోట్లతో యు జి డి

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, గ్రామపంచాయతీ ల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణను మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన చేసినట్లు తెలిపారు.

అభివృద్ధే లక్ష్యంగా ప్రతిపాదనలు

కల్వకుర్తి నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యే సమర్పించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం, మెరుగైన మౌలిక వసతులే లక్ష్యంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి

## వందేమాతరం 150 సంవత్సరాల స్ఫూర్తితో ఆమనగల్లులో ఘనంగా యువ సమ్మేళనం.





**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు: వందేమాతరం 150 సంవత్సరాల స్ఫూర్తితో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆమనగల్లు ఖండ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆమనగల్లులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది.

ఈ యువ సమ్మేళనానికి స్వయంసేవకులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు, బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన నాయకులు, యువత తదితరులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా వక్తలు వందేమాతరం స్ఫూర్తి, దేశభక్తి, జాతీయ భావన, యువతలో సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రసంగించారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు జాతీయ విలువలను కాపాడుతూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, ఐక్యతను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## వర్షాల కోసం ఎదురుచూపులు.. ఎండిపోతున్న వరి నారు.

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 12**

అల్లూరి జిల్లా . చింతపల్లి:- మండలంలోని కోరుకొండ గ్రామంలో వర్షాలు లేకపోవడంతో వరి సాగు చేపట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో వేసిన వరి నారు నీరు అందక ఎండిపోతుండటంతో పెట్టుబడులు వృథా అవుతాయేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆశించి రైతులు వరి నారు పోశారు. అయితే వర్షాలు ముఖం చాటేయడంతో నారుకు తగినంత నీరు అందక ఎండిపోతోందని తెలిపారు. ప్రస్తుతం నారును కాపాడుకునేందుకురైతులు ఇబ్బందులు పడుతున్నారు.



ప్రభుత్వం స్పందించి సాగునీటి వసతి కల్పించడంతో కోరుకొండ గ్రామ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంట పొలాల్లో కాపర్ వైర్లు, 9 మోటార్ల వైర్లు చోరీ

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 12/ జనసముద్రం న్యూస్**

స్థానిక వంగలపూడి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ విద్యుత్ మోటార్ల కాపర్ వైర్లను చోరీ చేశారు. గ్రామానికి చెందిన మద్దంశెట్టి వీర వెంకటరావుతో పాటు మరో ఆరుగురు రైతులకు చెందిన లంక, మెట్ట భూముల్లోని మొత్తం 9 మోటార్ల నుండి సుమారు 212 మీటర్ల వైర్లను దుండగులు పట్టుకుపోయారు. విద్యుత్ నిలిపివేసిన గంటన్నర వ్యవధిలోనే ఈ చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. పోయిన వైర్ల విలువ సుమారు 38వేల రూపాయలు వరకు ఉంటుందని, వైర్లు లేకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం, వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు కల్పించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం

**ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుసాతూరి చంద్రమౌళి**

**ఎల్కతుర్తి, ఆగస్టు 12 (జనసముద్రం):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రంలోపనిచేస్తున్నవర్కింగ్‌జర్నలిస్టులందరి కీ ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేయాలని ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాతూరిచంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ, కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పత్రికా సమావేశాలు నిర్వహించేందుకు, ప్రజా సమస్యలపై సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు అనువైన వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రంలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్రపోషిస్తున్నారనిచంద్రమౌళి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులకు స్థిరమైన ఆదాయ వనరులు లేకపోవడంతో కుటుంబ పోషణ విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మంజూరు చేసి, భవన నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. అదేవిధంగా కేవలం



అక్రిడిటేషన్ ప్రాతిపదికనే కాకుండా ప్రభుత్వం లేదా సంబంధిత సంస్థల ద్వారా గుర్తింపు పొందిన వర్కింగ్ జర్నలిస్టులను కూడా సంక్షేమ పథకాలకు అర్హులుగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడంతో పాటు వారి పిల్లలకు విద్యలో రాయితీలు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కృషి

జర్నలిస్టుల ప్రతినిధుల వినతిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్వీకరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టులు, జిల్లా కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం అర్హత కలిగినజర్నలిస్టులందరికీఇళ్లస్థలాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం అవసరాన్ని కూడా పరిశీలించి, సాధ్యమైనంత మేరకు సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వంజర్నలిస్టులసమస్యలనుపరిష్కరించే ందుకు ముందుకు రావడం అభినందనీయమని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాని ప్రవీణ్ గౌడ్, డాక్టర్ ఉదయ్ చందర్, బొంకూరి వంశీ, నల్ల రాజిరెడ్డి, అడ్డూరి అనిల్, అంబాల ప్రవీణ్, కొలిపాక శ్రీనివాస్, రామోజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పఠన కార్యక్రమం

## ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి ఆగస్టు 12(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ పాఠశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక పఠనం, నూతన పుస్తక పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థుల వయస్సు, తరగతులకు అనుగుణంగా విభజించి పరిచయం చేశారు. జీవిత చరిత్రలు, చారిత్రక అంశాలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం, గణితం, తెలుగు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలతో పాటు ఆంగ్లంలో బొమ్మలతో కూడిన చిన్న కథల పుస్తకాలు, సమకాలీన అంశాలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులతోచదివించారు. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర



విద్యాశాఖ సూచనల మేరకు ప్రతి తరగతికి వారానికి ఒక పీరియడ్‌ను గ్రంథాలయానికి కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయ పీరియడ్‌ను సద్వినియోగంచేసుకొనిపుస్తకపఠనాన్నిఒకఅలవాటు గా మార్చుకోవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా విషయ పరిజ్ఞానం పెరగడంతో పాటు వివేచన శక్తి, విశ్లేషణాత్మక ఆలోచనా విధానం అభివృద్ధి చెందుతాయని, సమాజంలో జరుగుతున్న



పరిణామాలనుఅర్థంచేసుకునేసామర్థ్యంపెరుగుతుంద ని చెప్పారు. భవిష్యత్తులో నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు కూడా గ్రంథాలయంలోని పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట సుహాసిని, వెంకట స్వామి, పద్మలత, కల్యాణి, రమాదేవి, శోభారాణి, ప్రేమ్ ప్రసాద్ రావు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి ఉద్యమ బలోపేతం.. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

## యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తాం: ఎమ్మార్పీఎస్

**ఎల్కతుర్తి, ఆగస్టు 12 (జనసముద్రం):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు నూతన తరం యువతను ఉద్యమంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో వీరనారాయణపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీనూతనకమిటీలనునియమించారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో యువతతో విస్తృతంగా చర్చించి నూతన కమిటీలను ప్రకటించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9న నిర్వహించనున్న నూతన మండల కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలను పూర్తి చేసే కార్యక్రమంలో భాగంగాఈసమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు బండారు సురేందర్ మాదిగ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇన్‌చార్జి అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ గ్రామాల్లో యువతను చైతన్యవంతం చేసి సామాజిక న్యాయం, విద్య, హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ



సభ్యులు గ్రామంలోని ప్రజలను, యువతను సంఘటితం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ వీరనారాయణపూర్ గ్రామ కమిటీ

అధ్యక్షుడు: చదిరం ప్రశాంత్ మాదిగ

అధికార ప్రతినిధి: చదిరం కరుణాకర్ మాదిగ

ప్రధాన కార్యదర్శి: చదిరం అజయ్ మాదిగ

ఉపాధ్యక్షుడు: చదిరం కృష్ణ మాదిగ

కోశాధికారి: చదిరం అంజి మాదిగ

కార్యదర్శి: చదిరం అజయ్ మాదిగ

సహాయ కార్యదర్శి: చదిరం విజయ్ మాదిగ

కార్యవర్గ సభ్యులు: చదిరం అఖిల్ మాదిగ, చదిరం అనిల్ మాదిగ, చదిరం రాకేష్ మాదిగ, చదిరం జానీ మాదిగ. ఎంఎస్పీ వీరనారాయణపూర్ గ్రామ కమిటీ

అధ్యక్షుడు: మంద కుమారస్వామి మాదిగ

అధికార ప్రతినిధి: చిట్యాల మధుకర్ మాదిగ

ప్రధాన కార్యదర్శి: చదిరం శ్రీనివాస్ మాదిగ

ఉపాధ్యక్షుడు: చదిరం కిరణ్ కుమార్ మాదిగ

కోశాధికారి: చదిరం రాజు మాదిగ

కార్యదర్శి: గొర్రె శ్రీనివాస్ మాదిగ

సహాయ కార్యదర్శి: చదిరం స్వామి మాదిగ

కార్యవర్గ సభ్యులు: చదిరం అశోక్ మాదిగ, చదిరం సారంగం మాదిగ, చదిరం అశ్వంత్ మాదిగ, చిట్యాల రమేష్ మాదిగ, మంద రాజు మాదిగ. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులకు ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. గ్రామస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొంకూరి వంశీ మాదిగ, అడ్డూరి ప్రశాంత్ మాదిగ, చిలుముల వినోద్ మాదిగతో పాటు పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఐబి బాధిత వ్యవసాయ భూముల సర్వే:-డిండి సర్పంచ్ రవి

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 12: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సూచన మేరకు డిండి గ్రామంలోని ఐబి బాధిత వ్యవసాయ భూముల సమస్యకు సంబంధించి సర్వే కార్యక్రమం 13-08-2026 గురువారం నుండి నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ నల్లగంతుల రవి తెలిపారు. సంబంధిత అధికారులు ఐబీ బాధిత రైతుల భూములను



పరిశీలించి, సర్వే ప్రక్రియ నిర్వహిస్తారని పేర్కొన్నారు. కావున బాధితు రైతులు తమ భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, పత్రాలు, ఆధారాలు మరియు అవసరమైన వివరాలతో సర్వే జరిగే ప్రదేశానికి హాజరై అధికారులకు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సంబంధిత రైతులు మరియు గ్రామప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# రైతుల ప్రయోజనాలే ముఖ్యం,ప్రతి ఎకరా పంటను కాపాడుకుంటాం

**- రెండో పంటకు చివరి వరకు నీరు అందించేందుకు బాధ్యతతో పనిచేస్తాం**

**- వచ్చే 30 రోజులు అత్యంత కీలకం.. ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా కాపాడుకుందాం**

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

నెల్లూరు, ఆగస్టు 12: జనసముద్రం జిల్లా ప్రతినిధి

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని, జిల్లాలో రెండో పంట సాగులో ఉన్న వరి పంటను కాపాడడమే ధ్యేయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ప్రతి ఎకరా పంటను కాపాడుకుంటామని, చివరి వరకు నీరు అందించేందుకు బాధ్యతతో పనిచేస్తామని స్పష్టం చేశారు.

నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బుధవారం ఉదయం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జిల్లాలో రెండో పంటకు నీటి విడుదల, సోమశిల, కండలేరు జలాశయాల్లో నీటి నిల్వలు, నీటి సరఫరాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి వృథాను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉదయగిరి, కావలి, సర్వేపల్లి, కోవూరు ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు.

తొలుత ఇరిగేషన్ అధికారులు జిల్లాలోని నీటి పారుదల సమస్యలు, కండలేరు జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, రెండో పంటకు అవసరమయ్యే నీటి పరిమాణం, నీటిని వృథా కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇప్పటికే చేపడుతున్న చర్యలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని డెల్టా, నాన్-డెల్టా ప్రాంతాల్లో నీటి సరఫరా పరిస్థితి, కాలువల వారీగా ఉన్న సమస్యలను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నీటిని ఆధారంగా చేసుకుని జిల్లాలో 3.22 లక్షల ఎకరాల్లో రెండో పంట సాగు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. నెల్లూరు, కోవూరు డెల్టా ప్రాంతాల్లో నీటి పారుదల సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు, కొరత లేకుండా చూడాలని

సూచించారు. నాన్-డెల్టా ప్రాంతాల్లోని కావలి, దక్షిణపు, కందుకూరు కాలువల్లో నీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రబీ పంటను కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సూచనల మేరకు వ్యవసాయ, నీటిపారుదల శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు పంటలకు అవసరమైన నీటిని తరలించడంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బందికర పరిస్థితులు రాకుండా ప్రతి ఎకరా పంటను కాపాడేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు.

రానున్న 30 రోజులు అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రైతులు సాగు చేసిన వరి పంట పొట్ట దశకు చేరుకుని గింజ ఏర్పడే దశలో ఉందని, ఈ సమయంలో నీటి పారుదలలో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు, సాగునీటి కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పొలం గట్లపై, కాలువలపై

నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రైతులకు అవసరమైన నీటిని అందించాలని సూచించారు.

కావలి కాలువలోని 12వ కిలోమీటర్ వద్ద సైఫన్‌లో ఏర్పడిన సమస్యలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్వయంగా పరిశీలించి, సరిదిద్దే చర్యలపై నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి తెలిపారు.

రైతులకు సాగునీరు సక్రమంగా అందించేందుకు ప్రాజెక్టు కమిటీలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, సాగునీటి సంఘాలతో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యానవన, పోలీస్ శాఖల

సమన్వయంతో బృందాలుగా ఏర్పడి స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ నీటి పారుదల వ్యవస్థను పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని రైతులకు రెండో పంటకు నీరు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కండలేరు జలాశయం నుంచి పరిమితంగా మాత్రమే నీటిని అందించే అవకాశం ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని సక్రమంగా నిర్వహించి రెండో పంటను పండించేలా చర్యలు తీసుకోవాలని తెలుగు గంగ ఇంజనీరింగ్ అధికారులకు సూచించినట్లు చెప్పారు.

రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగాఉంటుందనిమంత్రిఆనంరామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

రాబోయే 15 రోజులు అత్యంత కీలకం.. నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి కలెక్టర్

ప్రపంచవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి, నష్టాలు ఏర్పడినప్పటికీ, నీటిపారుదల సలహా మండలి (IAB) నిర్ణయాల మేరకు నీటి నిర్వహణను



సమర్థవంతంగా చేపట్టామని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా వరి సాగు సక్రమంగా లేని పరిస్థితుల్లో కూడా నెల్లూరు జిల్లాలో వరి పంటను నిర్వహించగలగడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

ప్రస్తుతం సెప్టెంబర్ నాటికి రెండవ పంట కాలం పూర్తవుతుందని, మరో 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ 30 రోజుల్లో రాబోయే 15 రోజులు అత్యంత కీలకమైనవని, నీటి నిర్వహణను సక్రమంగా చేపడితే ఈ సవాలు నుంచి బయటపడవచ్చని సూచించారు.

ఐఏబీ నిర్ణయాలు ఏ మేరకు అమలవుతున్నాయో, సమస్యలు ఎక్కడ ఉన్నాయో, వాటి పరిష్కార ప్రణాళికలు ఏమిటో స్పష్టంగా నివేదించాలని ఎస్‌ఈ ఇరిగేషన్, సోమశిల, టిజిపి అధికారులను ఆదేశించారు. అలాగే, జేడీ అగ్రికల్చర్ అధికారులు నిర్దిష్ట కెనాల్స్ కింద ఏ కిలోమీటర్ నుంచి ఏ కిలోమీటర్ వరకు పంట ఎప్పుడు చేతికి వస్తుందో ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని కోరారు.

**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ**

కావలి కాలువ 12వ కిలోమీటర్ వద్ద సైఫన్ దెబ్బతినడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ప్రతిరోజూ 30 నుంచి 40 మంది రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనా వేయడంతో పాటు కావలి కాలువకు కేటాయించిన 8 టీఎంసీల నీరు చిట్టచివరి భూములకు చేరేలా చూడాలని కోరారు. దెబ్బతిన్న సైఫన్‌ను నూతన సాంకేతికతతో పునర్నిర్మించాలని, ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 15 వేల ఎకరాల్లోని పంటలను

కాపాడేందుకు అవసరమైన చర్యలు

తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూగత ఐఐబి సమావేశంలో పెన్నా డెల్టాకు సుమారు 31 టీఎంసీలు, కావలి కాలువకు 8.25 టీఎంసీల నీరు కేటాయించారని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పరిధిలో సాగు ఆలస్యంగా ప్రారంభమయ్యే నేపథ్యంలో సెప్టెంబర్ చివరి వరకు నీటిని అందించాలని కోరారు. కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పూడిక, కలుపు, సాంకేతిక సమస్యల కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. వారంలో మూడు రోజులు ఇంజిన్ల వినియోగానికి అవసరమైన విద్యుత్ అందించి, మిగిలిన నాలుగు రోజులు విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి కాలువల ద్వారా నేరుగా చిట్టచివరి భూములకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం, రానున్న రోజుల్లో నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత జాగ్రత్తగా నీటి నిర్వహణ చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచించారు.

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో నీటి లభ్యతపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆవిరి నష్టాలు, తాగునీటి అవసరాలు తదితరాలకు సుమారు 15 టీఎంసీల నీరు అవసరమవుతుందని, సెప్టెంబర్ చివరి వరకు మరో 9 టీఎంసీల నీరు అవసరమయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. గతంలో 1.10 లక్షల ఎకరాల సాగుకు సుమారు 40 టీఎంసీల నీటిని వినియోగించారని, సాధారణంగా అంతటి ఆయకట్టుకు 12 నుంచి 15 టీఎంసీల నీరు సరిపోతుందని పేర్కొన్నారు. అధికంగా నీటిని వినియోగించడం వల్ల తదుపరి పంటలకు నీటి లభ్యతపై తీవ్ర ప్రభావం పడిందన్నారు.

ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టులో నీటి నిల్వలు పెరగకపోతే రానున్న రోజుల్లో నీటి పరిస్థితి ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించి, నీటి వృథాను పూర్తిగా అరికట్టాలని కోరారు. అధికారులు, ఇంజినీర్లు, నీటి సంఘాల అధ్యక్షులు బాధ్యతగా వ్యవహరించి సమర్థవంతమైన వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా ఒక్క నీటి బొట్టు కూడా వృథా కాకుండా చూడాలని సూచించారు.

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ**

పొదుపుగా నీటిని వినియోగిస్తూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో రెండో పంటకు పూర్తి ఆయకట్టుకు నీరు అందిస్తున్నామని, చివరి గ్రామమైన రామతీర్థం వరకు నీరు చేరేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు మండలాలకు సెప్టెంబర్ 17 వరకు, చివరి ఆయకట్టైన కొడవలూరు, విడవలూరు మండలాలకు సెప్టెంబర్ 30 వరకు నీరు అవసరమని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. నీటిని పొదుపుగా వినియోగించడం వల్ల కనిగిరి రిజర్వాయర్‌కు కేటాయించిన 13 టీఎంసీలలో 9.5 టీఎంసీలతోనే చివరి ఆయకట్టు వరకు నీరు అందించగలిగామని తెలిపారు. క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు పనిచేస్తున్న లస్కర్లకు సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి, కలెక్టర్‌ను కోరారు.

ఈ సమావేశంలో సోమశిల, కండలేరు, ఇరిగేషన్ ఎస్‌ఈ లు జి. రామచంద్రమూర్తి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, దేశ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు, ప్రాజెక్ట్ కమిటీల చైర్మన్ లు, నీటి సంఘాల నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన రామాపురం పోలీసులు



రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 12

అదృశ్యం అయిన మహిళ ఆచూకీని . కుటుంబ సభ్యుల కు అప్పగించిన రామాపురం ఎస్ఐ శివకుమార్ మహిళ కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన రామాపురం ఎస్ఐ శివకుమార్ ప్రత్యేక దృష్టి సారించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ గాలింపు చర్యలు చేపట్టి పోలీసుల నిరంతర ప్రయత్నాలు, ప్రత్యేక దర్యాప్తు ఫలితంగా మహిళ దువ్వూరులో ఉన్నట్లు గుర్తించి, ఆమెను సురక్షితంగా పోలీసుల ఆధీనంలోకి తీసుకువచ్చారు.

అనంతరం మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ రామాపురం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఆపరేషన్‌లో చురుకుగా పనిచేసిన ఎస్ఐ శివకుమార్ కి మరియు సహకరించిన పోలీసు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు. మహిళ కుటుంబ సభ్యులు తెలియజేశారు

## ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
వెల్దుర్తి మండలం, ఆగస్టు 12;

వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా గ్రామంలో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో, కూటమి ప్రభుత్వం, మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రెండేళ్ల పాలన కాలంలో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజనేయులు, కళ్లకుంట సొసైటీ చైర్మన్ బోయిన చిన్న లింగయ్య, మండాది టిడిపి సీనియర్ నాయకులు పాపిరెడ్డి, కుర్రి శివారెడ్డి,ఠటిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యువజనదినోత్సవము






నెల్లూరు, ఆగస్టు 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి

జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్నెల్, నెల్లూరు వారి ఆధ్వర్యములో బుధవారం న అంతర్జాతీయ యువజనదినోత్సవ కార్యక్రమాన్నినారాయణ

ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు నందు నిర్వహించడం జరిగినది.

ఈకార్యక్రమములోసెట్నెల్ముఖ్యకార్యనిర్వహణాధికారి ఎ. నాగేశ్వరరావు మాట్లాడుతూ నవతరం ఎదుర్కొంటున్నవిద్య,సాంస్కృతిక, సామాజికపరమైన సమస్యలపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రతి ఆగస్టు 12వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ ఏడాది ఉత్సవాలకు 'భిన్నమైన పరిస్థితులు సారూప్యం కలిగిన ఆకాంక్షలు' ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు.

మరో అతిధి నారాయణ ఇంజనీరింగ కళాశాలప్రిన్సిపల్ డావి.రవిప్రసాద్ గారు యువత దేశం లో 30 శాతం పైగా ఉన్నారని దేశ పునర్ నిర్మాణానికి ప్రగతి కి వారే సారధలు అని శ్రీ పి. సుధాకర్,ఎక్యూటీవ్ఇంజినీర్,ఏ.పి.యస్.పి.డి.సి. యల్., నెల్లూరు వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 15-24 ఏళ్ల వయసు యువత సంఖ్య సుమారు 120 కోట్లు. మొత్తం జనాభాలో 16 శాతం ఉన్న వీరికి మానవాళి భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఉంది. అని, అల్తాఫ్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ విద్యుత్ శాఖ వా రు యువత చెడు వయసనాలకు, ఆత్మ హత్య లు కు దూరంగా ఉండాలని దేశానీ కి వీరి సేవలను ప్రోత్సహించడం, సాధికారతను బలోపేతం చేయడం ముఖ్యంమని తెలిపారు. శ్రీ లక్ష్మి నారాయణన్ , రామకృష్ణ మిషన్ వారు మాట్లాడుతూ శ్రీ స్వామి వివేకానంద వారి స్ఫూర్తితోనే ఐక్యరాజ్యసమితి వారు ఈ అంతర్జాతీయ యువజనదినోత్సవకార్యక్రమాన్నినిర్వహించుచున్నార ని తెలిపారు.

అబ్దుల్ కుయుం , స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ యువత కు చదువు పూర్తిగా కాగని.ఉపాధి. అవకాశాలు ఉన్నాయని తెలిపారు, కళాశాల యువతకు సెట్నెల్.వారు వృకుత్తవ్వ పోటీలు నిర్వహించిగెలుపొందినవిద్యార్థులుకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందచేయడం జరిగినది.



## రహదారి ప్రమాదంలో గాయపడిన వైఎస్ఆర్ సిపి నాయకుడిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 12

రాయచోటి పట్టణం అలీమాబాద్ వీధికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు ఏసానుల్లా రహదారి ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకుని బుధవారం వారి నివాసానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ఏసానుల్లాను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్శి గొర్ల ఉపేంద్రా రెడ్డి,నాయకులు ఫయాజ్ అహమ్మద్,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకటరమణా రెడ్డి,ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి బుల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# గుడివాడలో 'ఇంటింటికి టీడీపీ'....15వ వార్డులో ఎమ్మెల్యే రాము విస్తృత పర్యటన

**- కూటమి ప్రభుత్వ 2 ఏళ్ల సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే**
**- ఓల్డ్ బైపాస్ రోడ్డు గోతులను పరిశీలించిన ఎమ్మెల్యే....**
**- వెంటనే పూడ్చాలని ఫ్లై ఓవర్ కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులకు సూచనలు....**
**- గుడ్‌మేన్‌పేట, నైజాంపేటలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే రాము**



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.12.

గుడివాడలో ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా ఇంటింటికి టిడిపి చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో 'ఇంటింటికి టీడీపీ' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో ఎమ్మెల్యే రాము వార్డుల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం 15వ వార్డులో కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విస్తృతంగా పర్యటించారు. ఓల్డ్ బైపాస్ రోడ్డుకు చేరుకున్న ఎమ్మెల్యే రాముకు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.

అనంతరం స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము... అక్కడి నుంచే 'ఇంటింటికి టీడీపీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పర్యటనలో భాగంగా ఓల్డ్ బైపాస్ రోడ్డులో నెలకొన్న గోతులను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులను పిలిపించి...మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గోతులను త్వరితగతిన పూడ్చి రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

అనంతరం గుడ్‌మేన్‌పేట, నైజాంపేట పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాము ఇంటింటికీ వెళ్లారు. స్థానిక ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ... 'బాగున్నారా...ప్రభుత్వపథకాలు అందుతున్నాయా... మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా... కూటమి ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది?' అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. 'ఇంటింటికి టీడీపీ' ప్రచార కరపత్రాలను అందజేశారు.ఎమ్మెల్యే రాము అడిగిన ప్రశ్నలకు పలువురు స్థానికులు చిరునవ్వుతో 'అంతా బాగుంది' అంటూ సమాధానం ఇవ్వడంతో... ప్రజలకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఎమ్మెల్యే రాము చర్యలు చేపట్టారు. పర్యటనలో గుర్తించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి... ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణ పరిష్కారం చూపాలన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ఇంటింటికి టీడీపీ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడమే మా ప్రధాన ఉద్దేశం అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వార్డుల్లో పర్యటించినప్పుడు ప్రజలు చెబుతున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్టు చెప్పారు.

ఈ పర్యటనలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గోర్జి సత్య నారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి,వసంతవాడ దుర్గారావు, జె ఎస్ పి సాయన రాజేష్, యార్లగడ్డ సుధారాణి, సయ్యద్ జబీన్, కొడాలి రామరాజు, గుడివాడ జోన్స్ దయానంద్, పంచకర్ల మహేష్,దొండపాటి మహేష్, గోవాడ శివ, పెద్ది వీరభద్రరావు, సూరగని సూరిబాబు, మెరుగు కిషోర్,వడ్డె గిరి,కురాడ మధు, జేఎస్పి ఇమ్మిశెట్టి భాను, గుండు వెంకట్రావు, పడాల పూర్ణ, వేమూరు శ్రీనాథ్, బి. పవన్,వార్డు నాయకులు ఇమాన్యుల్, జాయింట్ సెక్రటరీ ఏసేపు, గూడూరు సురేంద్ర, వి. సాగర్,నారీ చిన్నా, ఐజాక్, వేమూరి సుజాత, సంధ్యారాణి, విక్రమ్, పాపారావు, అనిల్, సాల్మన్ రాజ్, స్. రవీంద్ర, స్థానిక ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్ లో పాల్గొన్న చంద్రయ్య, నాగేశ్వరరావు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగస్టు 12;

విజయవాడ లో జరిగిన అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్ లో మాచర్ల నియోజకవర్గం నుండి నరమాల చంద్రయ్య. మరియు మడకా బాల నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు ముప్పాళ్ళ నాగేశ్వరరావు తో సెల్ఫీ దిగటం జరిగింది.

# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలతో ఎంతో మేలు





**- భీమవరం ప్రభుత్వాసుపత్రిలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్' వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి**

భీమవరం ఆగష్టు 12 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్' వాహనాలతో ఎంతో మేలు అని, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 13 వాహనాలను బుధవారం భీమవరం ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు ఈ సేవలను ప్రత్యేకంగా వినియోగించుకోవాలన్నారు102 నెంబరుకు ఫోన్ చేసి తల్లిబిడ్డ సేవలను వినియోగించుకోవాలన్నారుజిల్లాకు 13 వాహనాలు కేటాయించగా భీమవరంలో 10 వాహనాలు, 3 వాహనం జిల్లాలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాల ద్వారా గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షిత రవాణా సేవలు అందించనున్నారు. బాలింతలు సురక్షితంగా ఇంటికి చేరుకోగలిగేలా అత్యవసర సమయాల్లో గర్భిణులు ఆసుపత్రులకు చేరుకునేలా ఈ వాహనాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్లు, వైద్యులు, వైద్యశాఖాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# జాతీయస్థాయి త్రీ ఏ సైడ్ వాలీబాల్ పోటీలకు ఎంపిక



**నెల్లూరు, ఆగస్టు 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కావలిలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రీ-ఏ సైడ్ వాలీబాల్ పోటీల లో ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు పులగూర గౌతమ్, దగ్గుమాటి రవి వర్మ మహారాష్ట్ర నాసిక్ నందు జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ నిర్వహించారు.**

కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, డిప్లమా ప్రిన్సిపాల్ ఆర్.వి.రమణయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.రమేష్ బాబు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జాతీయస్థాయిలోనూ మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు.

# పేదల వైద్య ఖర్చులకు ఉదారంగా సాయం.

**- నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి మరో రూ.46 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు.**

**- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 35 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.**



**నెల్లూరు, ఆగస్టు 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 35 మంది బాధితులకు 46 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూటమి ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో 732 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.6 కోట్లు 47 లక్షల రూపాయల సాయం అందించడం సంతోషంగా ఉంది.

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా పేదల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆర్థికసాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# సెప్టెంబర్ లో హంగామా సృష్టించనున్న బ్యాచిలర్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 12;**

దేగల బాబు దర్శకత్వం లో హర్ష చెముడు ప్రధాన పాత్రధారిగా నటిస్తూ రూపొందుతున్న చిత్రం లీస్ట్ ఎలిజిబుల్ (బాచిలర్) సెప్టెంబర్ 18 నుంచి ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుందని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. ఈ తేదీని వెల్లడించే పోస్టర్ ని ప్రముఖ కథానాయకుడు సిద్దు జొన్నలగడ్డ ఇటీవల విడుదల చేశారు. ఆద్యంతం వినోదం పంచే బ్రహ్మచారి కథ ఇదని సినీ వర్గాలు తెలిపాయి.





నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# అంగన్వాడీ కేంద్రంలో పురుగుల ఖర్జూరం





**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఆగస్టు 12/ జనసముద్రం న్యూస్ :**

గర్భవతులు, బాలింతలు మరియు చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న “బాల సంజీవని“ టెక్ హోమ్ రేషన్ లో నాణ్యత పూర్తిగా కొరవడిందని స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఐ.సి.డి.ఎస్ పరిధిలోని మిర్తిపాడు ఎస్సీ కాలనీ అంగన్వాడీ సెంటర్ నందు పంపిణీ చేసిన రేషన్ సరుకుల్లో, ముఖ్యంగా ఎండు ఖర్జూరంలో పురుగులు రావడంతో లబ్ధిదారులు షాక్‌కు గురయ్యారు. పురుగులు పట్టిన, పాడైపోయిన ఖర్జూరాలను చూపిస్తూ స్థానిక మహిళలు, గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉన్నతాధికారుల తనిఖీలు, పర్యవేక్షణ లోపించడం వల్లే కాంట్రాక్టర్లు, సిబ్బంది ఇలాంటి నాణ్యత లేని పదార్థాలను సరఫరా చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే సరుకుల నాణ్యతను ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గర్భవతులు,బాలింతల ఆరోగ్యంతో చెలగాటమాడకుండా తక్షణమే మంచి నాణ్యత కలిగిన సరుకులను పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందుల్లో పడుతున్నాయని, తక్షణమే ఈ సమస్యపై అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి

**- “అనే నేను“ శీర్షికతో తమ సంకల్పాన్ని తెలపుతూ పోస్టు చేయాలి**

**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**నెల్లూరు, ఆగష్టు 12 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “అనే నేను“ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి“అనే నేను“ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా తన అభిప్రాయాన్ని అందరితో పంచుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం లభించి 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆరోజు నాటికి వ్యక్తిగా తాము, తమ ప్రాంతం, దేశం ఏవిధంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారో తెలుపుతూ ప్రజలంతా సామాజిక మాధ్యమాలు వేదికగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అదేవిధంగా తమ ప్రాంత, దేశ, రాష్ట్ర అభివృద్దిలో తాను ఏవిధంగా భాగస్వామ్యం కావాలనుకుంటున్నారో తెలుపుతూ “అనే నేను“ శీర్షికతో సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా తమ సంకల్పాన్ని తెలియజేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవంలోగా ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను తెలుపుతూ తమ సామాజిక మాధ్యమ అకౌంట్ల ద్వారా తమ అభిప్రాయాలు తెలియజేయాలన్నారు.

పౌరులు తమ అభిప్రాయాలను

ఏపీ గవర్నమెంట్ అఫీషియల్ ఇండిపెండెన్స్ డే 2026 మై ఇండియా మై విజన్ పాట్నార్ష నేషనల్ బిల్డింగ్ ఏపీ అప్సెల్ న్యూస్ పైన పేర్కొన్న యాష్ టాగ్ లకు జత చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయాలని మంత్రి ఆనం కోరారు.

# తిరుపతి, తిరువణ్ణామలై రహదారి అభివృద్ధికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీలు గురుమూర్తి, వైఎస్ అవినాష్ రెడ్డి, అన్నాదురై

**నెల్లూరు, ఆగస్టు 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

తిరుపతి నుంచి తమిళనాడులోని తిరువన్నామలై వరకు ఉన్న రహదారిని మరింత అభివృద్ధి చేసి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, తిరువణ్ణామలై ఎంపీ సి.ఎన్. అన్నాదురై కలిసి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో కలిశారు.

తిరుపతి, తిరువణ్ణామలై మార్గం రెండు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా తిరుపతి, కాణిపాకం, వేలూరు, తిరువణ్ణామలై వంటి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించే భక్తులకు ఎంతో ముఖ్యమైనదని ఎంపీలు కేంద్ర మంత్రికి వివరించారు. ఈ మార్గంలో రోజురోజుకూ పెరుగుతున్న రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రహదారిని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కోరారు.

రహదారి విస్తరణ, అవసరమైన చోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, వాహనదారులకు మెరుగైన భద్రత కల్పించేలా రహదారి ప్రమాణాలను పెంచడం వంటి అంశాలను ఎంపీలు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి, తిరువణ్ణామలై రహదారి అభివృద్ధి జరిగితే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య రవాణా మరింత సులభతరం అవుతుందని, రెండు రాష్ట్రాల ప్రజలు, భక్తులు, వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతారని ఎంపీలు తెలిపారు.

ఈ అంశంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ గురుమూర్తి తెలిపారు.

# శ్రీరాంపురంతండా లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం

## - ప్రతి ఇంటికి జూలకంటి ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, ఆగష్టు 12;**

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలో “ఇంటింటికి తెలుగుదేశం – ప్రతి ఇంటికి జూలకంటి బ్రహ్మానందరెడ్డి“ ప్రచార కార్యక్రమం విజయవంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, కుర్రి శివారెడ్డి, గ్రామ వాస్తవ్యులు, టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ మండాది పాపిరెడ్డి ఉప్పుతోళ్ళ రామకృష్ణ శ్రీరాంపురంతండా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికీ తిరిగి అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయటం జరిగింది.





# మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు అన్న క్యాంటిన్ కు విరాళం





**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 12:**

నిరుపేదలు, కూలి నాలి చేసుకుని జీవించే వారు ఆకలితో ఉండకూడదనే మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన అన్నా క్యాంటీన్లు ప్రజలకు పెద్ద భరోసాగా నిలుస్తున్నాయి. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభీష్టం మేరకు రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు అన్నా క్యాంటీన్లలో ప్రతిరోజూ ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా భోజనాలు అందించడం జరిగింది

రాయచోటి బస్టాండ్, మాసాపేట మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన రెండు అన్నా క్యాంటీన్లలో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరంగా ఉచిత భోజనాలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 10 లక్షల భోజనాలు ఉచితంగా పంపిణీ చేయగా, ఇందుకోసం రూ.50 లక్షలు ఖర్చు చేయడం సేవా కార్యక్రమానికి నిదర్శనంగా నిలిచింది.

మంగళవారం రాయచోటి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి అన్నా క్యాంటీన్ నిర్వాహకులకు రూ.4.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పేదలకు నిరంతరంగా ఉచిత భోజనాలు అందేలా ఈ సేవా కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సేవకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత సేవా కార్యక్రమాల ద్వారా కూడా పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలో రోజువారీ కూలీలు, నిరుపేదలు, వృద్ధులు, ఒంటరి మహిళలు, ఉపాధి కోసం వచ్చిన కార్మికులకు ఈ అన్నా క్యాంటీన్లు నిజమైన ఆపన్నహస్తంగామారాయనిప్రజలుఅభిప్రాయపడ్డారు .పేదల ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ లేదనే భావనతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. రూ.5కే భోజనం అందించే ప్రభుత్వ పథకాన్ని రాయచోటిలో పూర్తిగా ఉచితంగా అమలు చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు

# స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి: మెట్టు గోవిందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 12:**



ప్రతి ఒక్క విద్యార్థినీ , విద్యార్థి స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని, ముఖ్యంగా స్వామి వివేకానంద భావాలను అలవర్చుకొని, విద్యార్థి దశ నుంచి నైతిక, ఆధ్యాత్మిక విలువలతో మెలగాలని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జీవితము, సందేశం పై ఫోటో ఎగ్జిబిషన్ను 12.0 8. 2026 బుధవారం సాయంత్రం మూడు గంటలకు ఏర్పాటు చేసినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ఆయన రచనలు ,సందేశము ద్వారా స్వాతంత్రోద్యమంలో పోరాడి స్వతంత్రాన్ని తెచ్చిపెట్టారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం విద్యను అభ్యసించాలని గోవింద రెడ్డి కోరారు.

అంతేకాకుండా వారి యొక్క త్యాగనిరతి ,క్రమశిక్షణ, దేశభక్తి లను అలవర్చుకొని వారి అడుగుజాడల్లో నడిచినప్పుడే మనకి నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అవుతుందని గోవిందరెడ్డి అన్నారు. కాబట్టి మీరందరూ పేద ప్రజల కోసం ,సమాజం కోసం, దేశం కోసం త్యాగం , సేవ చేస్తూ మహానుభావులు కలలు కన్నా నవభారత నిర్మాణానికి నాంది పలకాలని మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతిభా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ

80వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ప్రతి స్కూల్స్ లోను, కాలేజీల్లోనూ ముఖ్యంగా ఈ రోజు మా కళాశాలలో ఈ విధంగా పిల్లలకు స్వాతంత్ర సమరయోధులు యొక్క త్యాగము సేవ భావాలను తెలియజేయుట చాలా ఆనందంగా ఉందని కావున ప్రతి ఒక్కరు ఆ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని నింపుకొని మహానుభావులు కలలుకన్న భారతదేశాన్ని నిర్మించాలని నారాయణ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రతిభ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్, విద్యార్థిని ,విద్యార్థులు, శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మనుబోలు గ్రామపంచాయతీలో పల్లెవీక్షణ

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, ఆగస్టు 12 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టిన "పల్లెవీక్షణ" కార్యక్రమం ఈనెల 13న (గురువారం) మనుబోలు గ్రామపంచాయతీలో నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించడంతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను సమీక్షించనున్నారు.

పర్యటనలో భాగంగా కలెక్టర్ ముందుగా యాచవరం ప్రాంతంలో విబిజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన డిస్ట్రిబ్యూటరీ కాలువ పునరుద్ధరణ పనులను పరిశీలిస్తారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలను సమీక్షిస్తారు. అలాగే మనుబోలు గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ ( ఎస్ డబ్ల్యూ పిసి ) షెడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలిస్తారు.

మనుబోలు సచివాలయంలోని రైతు సేవా కేంద్రంలో ఛాంపియన్ రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించడంతో పాటు రైతులకు పిడిఎంఎస్ కిట్లు, పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తారు.

అదేవిధంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గ్రాస విత్తనాలు, పశువుల మేత పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

వెలుగుసెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలెక్టర్ సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు.

అనంతరం గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.

# కారంపూడి ఎస్సై వాసు పై సస్పెన్షన్ ఎత్తివేత..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 12;**

మిర్చి వ్యాపారం చేసి ఆర్థికంగా నష్టపోయిన గాదెవారి పల్లెకు చెందిన చల్లా అయ్యప్పను కారంపూడి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎస్సై వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, అప్పట్లో ఎస్సై వాసును సస్పెండ్ చేయటం జరిగింది. తాజాగా విచారణ అనంతరం, ఎస్సై వాసు సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉన్నతాధికారుల నిర్ణయం తీసుకున్నారు.

# మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన షెడ్యూల్ వివరాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 12;**



జూలకంటి బ్రహ్మానందరెడ్డి
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 13.8.2026 గురువారం మధ్యాహ్నం 1.30 నిమిషాలకు కారంపూడి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ బంగ్లాలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారంపై నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 నిమిషాలకు దుర్గి మండలం కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారంపై నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3.30 నిమిషాలకు రెంటచింతల మండలం కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారంపై నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం, తెలియజేసింది.

# పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి తో క్యాడర్ మీటింగ్

- 13 తేదీ గురువారం నాడు రేపు మధ్యాహ్నం 2 గంటలకు
- సింగవరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో క్యాడర్ మీటింగ్

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 12**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం సింగవరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర తెలుగు దేశం పార్టీ క్యాడర్ మీటింగ్ ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి హాజరవుతున్నారు కావున ఈ యొక్క కార్యక్రమానికి క్లస్టర్ ఇంచార్జ్ లు. మరి ముఖ్యంగా యూనిట్ ఇంఛార్జి లు.బూత్ ఇంఛార్జి లు. గ్రామ కమిటీ నాయకులు హాజరుకావాలి

వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొనాల్సిందిగా కోరుచున్నాము

క్యాడర్ మీటింగ్ అయిన తర్వాత చిడిపాలెం పంచాయితీ సింగవరం గ్రామంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది

# మదనపల్లి -బెంగళూరు హైవేలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మదనపల్లి యువకుడు స్పాట్ డెడ్









**జనసముద్రం న్యూస్ మదనపల్లి, 12 ఆగష్టు :-**

మదనపల్లి వాసి మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కల్చర్ల శ్రీనివాసులు నాయుడు ద్వితీయ కుమారుడు మధుసూదన్ మంగళవారం సాయంత్రం బెంగళూరుకి తన కెటిఎమ్ డ్యూక్ బైక్ లో బయలుదేరాడు. చింతామణి దాటిన తర్వాత కైవరం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు చింతామణి పోలీసులు తండ్రికి మంగళవారం రాత్రి 10:30 సమయంలో తెలియజేశారు. ప్రమాద తీవ్రతకు బైక్ విడిభాగాలు మరియు మధు చేయి కనీసం 50 మీటర్ల దూరంలో అక్కడక్కడ పడి ఉండటం కలవరం రేపింది. చింతామణి పోలీసులు కేసు రిజిస్టర్ చేసుకుని విచారణ జరుపుతున్నారు. చింతామణి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని స్వస్థలం మదనపల్లి కు తరలించి రేపు అనగా గురువారం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

# తిరంగా ర్యాలీతో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు శ్రీకారం

## దేశభక్తి, జాతీయ సమైక్యతను పెంపొందించడమే లక్ష్యం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నెల్లూరు, ఆగస్టు 12: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందుగా నెల్లూరు జిల్లాలో తిరంగా ర్యాలీతో సంబరాలకు శ్రీకారం చుట్టామని రాష్ట్రదేవాదాయశాఖమంత్రిఆనంరామనారాయణరెడ్డి అన్నారు.

బుధవారం ఉదయం కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో 275 అడుగుల జాతీయ జెండాతో భారీగా నిర్వహించిన తిరంగా ర్యాలీని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వై.ఓ. నందన్, అధికారులు, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొని దేశభక్తి ఉప్పొంగేలా నినాదాలు చేస్తూ వి ఆర్ సి వరకు ర్యాలీని నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్" పేరుతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా తిరంగా ర్యాలీతో కార్యక్రమాలను ప్రారంభించామని, అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం, సోషల్ మీడియా క్యాంపెయిన్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఆగస్టు 15న పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవ భావాన్ని మరింత పెంపొందించడమే తిరంగా ర్యాలీ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి భారతదేశ ఔన్నత్యం, దేశ సౌభాగ్యం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అధికారులు,ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సమష్టిగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. తిరంగా ర్యాలీ ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీలో విద్యార్థిని విద్యార్థులు, అధికారులు, స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాల దగ్గర ఘనంగా జరిగిన ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగస్టు 12;**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) 91వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నర్సరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల దగ్గర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మ హక్కు అని పిడికిలి బిగించి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఏఐఎస్ఎఫ్ నినదించి పోరాడింది. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ సంఘాన్ని స్థాపించి స్వాతంత్ర కోసం ఎంతమంది విద్యార్థులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడారని మరియు నాటి నుండి నేటి వరకు విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కులు కోసం నిరంతరం పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని వారన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను కాషాయకారణ చేయాలని పెద్ద ఎత్తున చేస్తున్నారని అందులో భాగంగానే విద్యలో సంస్కరణలు తెస్తున్నామని చెప్పి ఎన్ఈపి -2020 తీసుకొని వచ్చారని ఇది పూర్తిగా విద్యార్థులకు వ్యతిరేకంగా ఉందని అందుకే ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకించిందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష నిర్వహించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అందుకే దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేయడం వలన మోడీ ప్రభుత్వం దిగివచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇది విద్యార్థుల విజయమని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నిర్వహించే పోటీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని, వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని, ప్రభుత్వ విశ్వవిద్యాలలకు నిధులు కేటాయించాలని వారు సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కాసా రాంబాబు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హేమంతు, మధు, నజీర్, చాణిక్య, కిరణ్, మనోజ్, హుస్సేన్, విజయ్, సైదా, సిపిఐ నాయకులు సత్యనారాయణ రాజు, ఉప్పలపాటి రంగయ్య, కోయి శ్రీను, నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి ప్రాణవాయువు - గ్రామానికి 10 మందికి ఉపాధి, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయం: ఇన్చార్జ్ చమర్తి







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 12:**

ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి పంచాయతీ నందు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు రాజంపేట అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు తో కలిసి స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి యూనిట్, మండల స్థాయి కమిటీల ఏర్పాటును 3 నుండి 4 రోజుల్లోగా పూర్తి చేయాలని నాయకులను ఆదేశించారు. గతంలో పలు నియోజకవర్గాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు పర్యవేక్షణ పార్టీకి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు.

ప్రతి గ్రామంలోనూ కనీసం 10 మంది క్రియాశీల కార్యకర్తలను ఎంపిక చేసి, వారికి ప్రభుత్వం అందిస్తున్న హార్టికల్చర్, డ్వాక్రా మరియు ఇతర స్వయం ఉపాధి పథకాలు, రుణ అవకాశాలపై అవగాహన కల్పిస్తామని చమర్తి వెల్లడించారు. ప్రతీ మండల పరిధిలో నిపుణులతో ప్రత్యేక సదస్సులు నిర్వహించి కార్యకర్తలను ఆర్థికంగా స్థిరపడేలా ప్రోత్సహిస్తామన్నారు. అలాగే ప్రజలు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను తోట కల్యాణమండపంలో జరిగే ప్రత్యేక సదస్సులో అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలపై గతంలో నమోదైన అక్రమ కేసుల విషయమై ఎస్పీ స్థాయి అధికారులతో మాట్లాడామని, కార్యకర్తలకు అండగా ఉంటూ పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

రాచగుడిపల్లిలో "ఇంటింటికీ తెలుగుదేశం" ప్రచారం సమావేశం అనంతరం రాచగుడిపల్లి పంచాయతీ నందు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు గారితో కలిసి "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించారు. చమర్తి జగన్ మోహన్ రాజు పంచాయతీలోని ప్రతీ ఇంటికీ వెళ్లి 'సూపర్ సిక్స్' పథకాల అమలు తీరును, ప్రజల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, పనులు చేసి చూపించే ప్రభుత్వమని పేర్కొంటూ, తాగునీటి సమస్య నివారణకు నూతన బోరు పాయింట్‌ను ప్రారంభించారు.

రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా చమర్తి పునరుద్ఘాటించారు. క్షేత్రస్థాయి నుంచి ప్రతి కేడర్ ఐక్యంగా శ్రమిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని సునాయాసం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, జడ్పీటీసీ ఏ. ముద్దుకృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆలూరు వెంకటసుబ్బయ్య,క్లస్టర్ ఇన్చార్జ్ ఈశ్వరయ్య, బొబ్బిలి రాయుడు ఎస్వీ రమణ ఎంవి రమణనల్లగొండు వెంకటసుబ్బారెడ్డి సాలా బాద్ బుజ్జిఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం ఒనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136